

కృష్ణలంక పోలీస్ స్టేషన్ వద్ద వల్లభనేని వంశీమోహన్

అడ్డంగా దొరికారు

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో చిక్కిన వల్లభనేని వంశీ

దాడి సూత్రధారి వంశీనే.. కానీ, తెరవెనుక మంత్రాంగం

కలుగులో ఉన్న ఎలుక ఎన్ని రోజులు తప్పించుకోగలదు? ఏదో ఒకరోజు బయటకు రాకమానదు. వచ్చాక చేతికి చిక్కకా మానదు. ప్రస్తుతం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఏం లేదు. గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కీలక సూత్రధారి వంశీనే అయినా తన చేతికి మట్టి అంటకుండా తెరవెనుక కథ నడిపించిన ఆయన మొత్తం 93 మంది నిందితుల్లో ఏ71గా నిలిచారు. ఎన్నికల ముందు నమోదైన కేసు.. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం రావడం, సీఐడీ చేతికి చేరడంతో ఏ71గా ఉన్న వంశీ ఎలా చిక్కుతారని అందరూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఈలోపు కోర్టు నుంచి ఇంటీరియం ఆర్డర్ తెచ్చుకున్న వంశీని ఏం చేయలేరని భావించారు. కానీ, తన కేసును తానే తవ్వుకున్నట్టు.. ఈ కేసులో ఫిర్యాది సత్యవర్ధన్‌ను ప్రలోభాలకు గురిచేయడం, కుటుంబ సభ్యులను బెదిరింపులకు పాల్పడటంతో వల్లభనేని వంశీమోహన్ అరెస్టు కథకు అడుగులు పడేలా చేసింది. కలుగులో ఉన్న ఎలుక కావాలనే బయటకు వచ్చి సీఐడీకి చిక్కింది.

- 93 మంది నిందితుల్లో ఏ71 నిందితుడిగా నమోదు
- ఎలాగైనా తప్పించుకోవాలని కుటిల ప్రయత్నాలు
- ఫిర్యాది సత్యవర్ధన్‌ను ప్రలోభాలకు గురిచేశారని ఆరోపణలు
- రూ.అరకోటి వరకు ఆశ చూపడంతో సీఐడీకి చిక్కిన ఆయుధం
- తప్పించుకోబోయి ఇరుక్కుపోయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే



వైద్య పరీక్షల నిమిత్తం వంశీని ప్రభుత్వాసుపత్రి లోపలికి తీసుకెళ్తున్న పోలీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి.. వైసీపీ హయాంలో జరిగిన ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో కీలక సూత్రధారి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్. పథక రచన చేసింది ఆయనేనని వైసీపీ వర్గాలే బాహాటంగా చెబుతాయి. తన కార్యాలయం నుంచే మొత్తం దాడి ఎపిసోడ్‌ను నడిపించారన్నది అభియోగం. దీంతో ఆయన ఏ71 నిందితుడిగా ఉన్నాడు. దాడికి ప్రధాన సూత్రధారే అయినా.. చేతికి మట్టి అంటకుండా చేయటం వల్ల వంశీ ఏ71గా చేర్చారు. ఇన్నాళ్లూ స్తబ్దుగా ఉన్న ఈ కేసు టీడీపీ కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ తెరపైకి వచ్చింది. నిందితులను గుర్తించటం, ఆధారాలు సేకరించటం వంటి వాటికి చాలా సమయమే పట్టింది. నవంబరులో కేసును సీఐడీకి బదిలీ చేశాక వేగం పుంజుకుంది. ఈ కేసులో ముందస్తుగా వంశీ హైకోర్టు నుంచి ఇంటీరియం ఆర్డర్ కూడా తెచ్చుకున్నారు. మొత్తం 93 మంది నిందితుల్లో 49 మందినే అరెస్టు చేశారు. మరో 31 మంది మాత్రం అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. ఇంకా 13 మంది అజ్ఞాతంలో ఉన్నారు.

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయి..

ఈ కేసులో దొరక్కుండా, చిక్కకుండా తెలివిగా వ్యవహరిస్తున్న వంశీ తనంతట తాను ఈ కేసును తిరగతోడుకున్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ప్రత్యక్ష సాక్షి, బాధితుడైన కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ పేరుతో కేసు పెట్టించారు. ఈ కేసును అప్పట్లో టీడీపీ నేత బచ్చుల అర్జునుడు కుమారుడు బోస్ స్వయంగా సత్యవర్ధన్ ద్వారా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. సీఐడీకి బదలాయించాక కేసులో పురోగతి నెలకొనటంతో పరిణామాలు వేగంగా మారాయి. దీంతో ఇప్పటి వరకు చిక్కకుండా ఉన్న వంశీ ఒక్కసారిగా తనకు తానే ఇరుక్కున్నారు. ఈ కేసు పెట్టిన సత్యవర్ధన్‌ను తమ దారిలోకి తెచ్చుకునే ప్రయత్నాలు చేశారని తెలుస్తోంది. రామవరప్పాడులోని సత్యవర్ధన్ కుటుంబాన్ని ముందుగా వైసీపీ రౌడీమూకలు బెదిరించినట్టుగా సమాచారం. ఈ బెదిరింపులతోనే సత్యవర్ధన్ తల్లి పలుమార్లు టీడీపీ నాయకుల దగ్గరకు వెళ్లి భయాందోళన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి ఏమైనా అవుతుందేమోనని, తమ బిడ్డ పరిస్థితి ఏమిటని ఆమె వాపోయారు. ఓ పథకం ప్రకారం బెదిరింపులు సాగించాక ప్రలోభాలకు తెరతీసినట్టు సమాచారం. రూ.అరకోటి మేర ప్రలోభాల ఎర వేసినట్టుగా తెలుస్తోంది. ఈ కేసు తమకు ప్రతికూలంగా వస్తే రూ.2 కోట్ల మేర ఖర్చు మిగతా 6లో..



కృష్ణలంక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసు కంచె

హైడ్రామా

హైదరాబాద్ నుంచి బెజవాడకు వంశీ

- భవానీపురం పీఎస్ వద్ద మొదటి స్టాప్
- అక్కడి నుంచి కృష్ణలంక పీఎస్‌కు తరలింపు
- పోలీసుల కాన్వాయ్ వెనుకే వచ్చిన వంశీ సతీమణి
- అడ్డుకుని విచారించి పంపేసిన పోలీసులు
- కృష్ణాజిల్లాలో 144 సెక్షన్, బెజవాడలో 30 సెక్షన్ అమలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అరెస్టుతో ఎన్టీఆర్, కృష్ణాజిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. వంశీ అరెస్టుకు వ్యతిరేకంగా వైసీపీ అరాచక శక్తులు రహదారులపైకి వచ్చే అవకాశం ఉందని గ్రహించి అన్ని ప్రాంతాల్లోనూ భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లో వంశీని అరెస్టు చేసిన పోలీసులు రోడ్డు మార్గాన విజయవాడ తీసుకొచ్చారు. జగ్గయ్యపేట నుంచి విజయవాడ వరకు ఎలాంటి అల్లర్లు జరక్కుండా ఏర్పాట్లు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీసీ కెమెరాల ద్వారా వంశీని మిగతా 6లో..

బెజవాడలో హై అలర్ట్

నిషేధాజ్ఞలు విధించిన సీపీ

- పోలీసు నిఘాలో గన్నవరం నియోజకవర్గం
- కృష్ణలంక పీఎస్ వద్ద వంశీ అనుచరుల హంగామా
- ఆసుపత్రి, కోర్టు వద్ద కూడా అదే పరిస్థితి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : వంశీ అరెస్టు నేపథ్యంలో పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు నగరంలో నిషేధాజ్ఞలు విధించారు. ఏప్రిల్ 3వ తేదీ వరకు నగరంలో ఎలాంటి నిరసనలు, ఆందోళనలు నిర్వహించవద్దని ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు గురువారం నుంచే అమలు చేశారు. మరోపక్క గన్నవరం జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు కూడా నిషేధాజ్ఞల ఉత్తర్వులిచ్చారు. కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు బందోబస్తును ఏర్పాటు చేశారు. వంశీ ఉన్న వాహనాలపై డ్రోన్లతో నిఘా ఉంచారు. ప్రభుత్వాసుపత్రి నుంచి రాత్రి 10 గంటల సమయంలో కోర్టుకు తీసుకెళ్లారు. ప్రభుత్వాసుపత్రి, కోర్టుల భవనం, జిల్లాజైలు వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కోర్టు, జిల్లాజైలు చుట్టుపక్కల మార్గాలను మూసేశారు. గన్నవరంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. నగరంలోని యార్లగడ్డ ఐకాన్‌కు పెద్దసంఖ్యలో టీడీపీ శ్రేణులు చేరుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు.

మాజీ మంత్రి పేర్ని నాని హౌస్ అరెస్టు

- ఇంటికి వెళ్లి నానీతో చర్చించిన ఏఎస్పీ, డీఎస్పీ

8లో

వంశీ అరెస్టులో తప్పులేదు

- మంత్రి కొల్లు రవీంద్ర

8లో

రాజకీయాల్లో ఆత్మహత్యలే..!

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

వేట మొదలు

వైసీపీ మాజీల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- తర్వాత లిస్టులో జోగి, కొడాలి, పేర్ని
- బియ్యం దొంగతనం కేసులో పేర్ని నాని
- 'అగ్రిగోల్డ్' కేసులో ఇరుక్కున్న జోగి కుటుంబం
- చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో కూడా..
- గుడివాడ టీడీపీ ఆఫీసుపై దాడిలో కొడాలి నానిపై త్వరలో కేసు

అధికారంలో ఉండగా చెలరేగిపోయిన వైసీపీ మాజీ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరిగా ఉచ్చు బిగుస్తోంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసీపీ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసినవారు, ఎమ్మెల్యేల అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. సభ్యసమాజం తలదించుకునేలా బూతులతో పేట్రేగిపోయారు. అరాచకాలు, అక్రమాలకు ఊతమిస్తూ తమ అనుయాయులతో ప్రజలను జలగల్లా పీడించారు. ప్రజలకు అండగా నిలుస్తున్నారన్న ఉద్దేశంతో టీడీపీ నాయకులు, ఆఫీసులపై దాడులకు తెగబడ్డారు. భయానక వాతావరణాన్ని సృష్టించారు. అధికారం ఉంది కదా.. అని కన్నూమిన్నూ కానకుండా అరాచకాలకు పాల్పడిన వారిపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ఫలితంగా ఒక్కొక్కరి పాపాలు పండుతున్నాయి.



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ఆఫీసులపైనా, చంద్రబాబు ఇంటిపైనా దాడులకు పాల్పడిన వారంతా ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన వైసీపీ నేతలే. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌తో పాటు మాజీ మంత్రులైన జోగి రమేశ్, పేర్ని నాని, కొడాలి నాని, వెలంపల్లి శ్రీనివాసరావుతో పాటు దేవినేని అవినాశ్ సాగించిన అడ్డగోలు వ్యవహారాలు అన్నీ ఇన్నీ కావు. నాడు అధికారగర్వంతో విర్రవీగిన వారి భరతం పట్టేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అసలైన చేప గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ తాజాగా వలకు చిక్కారు. టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించి కీలక సూత్రధారి, పథక రచనకు శ్రీకారంచుట్టిన వంశీమోహన్ కేసు నుంచి తప్పించుకునేందుకు ఫిర్యాదుదారుడినే ప్రలోభపెట్టాడన్న ఫిర్యాదులపై అరెస్టయ్యారు. గతంలో చంద్రబాబు కుటుంబంపై వంశీ ఎన్నో వ్యక్తిగత దూషణలు చేశారు. సభ్యసమాజం వినలేని మాటలతో పాటు కుటుంబాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేశారు.

జోగి రమేశ్ చుట్టూ ఉచ్చు

చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించిన మాజీమంత్రి జోగి రమేశ్ ఇప్పటికే విచారణను ఎదుర్కొంటున్నారు. నేడో రేపో ఆయన అరెస్టు కాక తప్పదు. అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అగ్రిగోల్డ్ భూములను బలవంతంగా కొనుగోలు చేశారని కూడా ఈయనపై అభియోగాలు ఉన్నాయి. ఈ కేసులో జోగి రమేశ్ తనయుడు ఇప్పటికే అరెస్ట్ అయ్యాడు. జోగి రమేశ్ తెలివిగా తప్పించుకున్నా.. అధికారాన్ని మాత్రం అడ్డగోలుగా దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడులకు పాల్పడిన తరుణంలోనే చంద్రబాబు ఇంటిపై కూడా దాడి చేయటానికి జోగి రమేశ్ సారథ్యం వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కూడా జోగి తప్పించుకునే పరిస్థితి లేదు. విచారణ పూర్తయితే ఆయన్ను అరెస్టు చేసే అవకాశముంది.

నేడోరేపో కొడాలి నాని కూడా..

గుడివాడకు చెందిన మరో మాజీమంత్రి కొడాలి నాని అధికారం మత్తులో చంద్రబాబును, ఆయన కుటుంబాన్ని తిట్టని తిట్టులేదు. ఆయన బూతులకు సభ్యసమాజం తలవంచుకోవాల్సి వచ్చింది. అధికార బలంతో, బూతులతో పేట్రేగిపోయిన కొడాలి నాని మిగతా 6లో..

పేదల బియ్యం మాయం కేసులో పేర్ని నాని

తెలుగుదేశం పార్టీపై కన్నూమిన్నూ కానకుండా విరుచుకుపడిన మరో మాజీమంత్రి పేర్ని నాని కూడా పేదల బియ్యం అమ్ముకున్న కేసులో చిక్కుకున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సివిల్ సప్లయిస్ బఫర్ గోడౌన్‌కు తన భార్య పేరుతో ఉన్న గోడౌన్‌ను లీజుకిచ్చారు. అధికారం ఉంది కదా.. అని అక్రమాలకు పాల్పడ్డారు. పేదల బియ్యాన్ని అమ్మేసుకున్నారు. దొంగతనం బయట పడ్డాక సొమ్ములు చెల్లిస్తామని లేఖ రాశారు. దీనిపై కేసు నడుస్తోంది. ఈ కేసులో పేర్ని నాని, ఆయన సతీమణి.. ఇద్దరూ నిందితులుగా ఉన్నారు. ముందస్తుగా బెయిల్ తెచ్చుకోవటంతో అరెస్టు కాలేదు.

రీసెర్చ్ విభాగంలో గందరగోళం

కృష్ణా యూనివర్సిటీలో 57 ఫైళ్లు మాయం

- నెల రోజులకుపైగా రీసెర్చ్ విభాగం మూత
- విద్యార్థులకు సమాధానం చెప్పేవారే కరువు
- తర్వాత రమ్మని పంపేస్తున్న అధ్యాపకులు



కృష్ణా యూనివర్సిటీ

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : కృష్ణా యూనివర్సిటీ అధికారుల తీరు నానాటికీ వివాదాస్పదంగా మారుతోంది. వర్సిటీలో వివిధ అంశాలపై పరిశోధనలు చేసుకున్న విద్యార్థులు యూనివర్సిటీకి వస్తే, వారికి సరైన సమాధానం చెప్పేవారే కరువయ్యారు. ఇప్పటికే రీసెర్చ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గైడ్‌లను కేటాయించకుండా మిన్నకుండిపోయారు. ఉద్యోగాలు చేస్తూ వివిధ ప్రాంతాల నుంచి రీసెర్చ్‌లో తమ పేరును నమోదు చేయించుకునేందుకు, గైడ్‌ల నియామకానికి సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు యూనివర్శిటీకి వస్తే రీసెర్చ్ విభాగం కార్యాలయానికి తాళంవేసి కనిపిస్తోంది. అధ్యాపకులను వివరాలు అడిగితే, తమకేమీ తెలియదని, తరువాత రావాలని చెప్పి పంపేస్తున్నారు.

జనవరి 10న ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ రాజీనామా

కృష్ణా యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ) విభాగం డైరెక్టర్‌గా ఐదు నెలలుగా పనిచేస్తున్న డాక్టర్ జయశంకరప్రసాద్ తన పదవికి జనవరి 10న రాజీనామా చేశారు. ఆ పదవిని జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ విభాగాల్లో పనిచేసే అధ్యాపకుల్లో ఒకరికి ఇస్తారనే ప్రచారం జరిగింది. కాగా, గతంలో ఆరేళ్లు ఆర్‌అండ్‌డీ డైరెక్టర్‌గా పనిచేసిన కిరణ్‌కుమార్ అనే అధ్యాపకుడికి ఈనెలాఖరు వరకు బాధ్యతలు అప్పగించారు. కానీ, ఆయన చార్జ్ తీసుకోలేదు.

57 ఫైళ్లు మాయం

కృష్ణా యూనివర్సిటీలోని ఆర్‌అండ్‌డీ విభాగం నుంచి 2021-22 విద్యా సంవత్సరంలో కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాలకు సంబంధించిన 57 ఫైళ్లు మాయమయ్యాయి. ఐదు నెలల క్రితం ఆర్‌అండ్‌డీ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న జయశంకరప్రసాద్ ఈ విషయంపై యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. వీటిపై సరైన మిగతా 6లో..

ఇబ్బందులివీ..

యూనివర్సిటీలోని ఆర్‌అండ్‌డీ విభాగంలో పనితీరును పరిశీలించేందుకు ప్రతి జనవరి, జూన్‌లో రీసెర్చ్ రివ్యూ మీటింగ్ (ఆర్‌ఆర్‌ఎం) నిర్వహించాలి. రీసెర్చ్ స్కాలర్లు సరైన విధంగానే పరిశోధనలు చేస్తున్నారా లేదా అనే అంశాన్ని ఈ సమావేశంలో పరిశీలించాలి. సరైన మార్గంలో పరిశోధనలు చేసేలా మార్గదర్శకాలు ఇవ్వాలి. జనవరి 19న ఆర్‌ఆర్‌ఎం నిర్వహించాల్సి ఉన్నా ఇంతవరకు నిర్వహించనేలేదు. ఈ ఏడాది 50మందికిపైగా నూతనంగా రీసెర్చ్ చేసేందుకు వివిధ విభాగాల్లో చేరారు. ఎంచుకున్న విభాగాలను ఆధారంగా చేసుకుని గైడ్‌లను కూడా ఇంతవరకు నియమించలేదు. యూనివర్సిటీ ఆర్‌అండ్‌డీ విభాగానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పాతవాటినే ఉంచారు. వివిధ ప్రాంతాల నుంచి రీసెర్చ్ స్కాలర్లు యూనివర్సిటీకి వస్తున్నారు. తమకు గైడ్‌లను కేటాయించాలని వారు కోరుతుండగా, తమకేమీ తెలియదని, కొంతకాలం వేచి ఉండాలని చెప్పి వెనక్కు పంపేస్తున్నారు ఆర్‌అండ్‌డీ విభాగం కార్యాలయం తలుపులు కూడా తీయకపోవడంతో ఈ విభాగంలో సమాధానం చెప్పేవారే కరువయ్యారు. ఇప్పటికే రీసెర్చ్ పూర్తిచేసిన వారు తమ పరిశోధనలను సమర్పిస్తే, వారికి వైవా నిర్వహించి, పీహెచ్‌డీలను ప్రదానం చేసేందుకు అనుమతులు ఇవ్వాలి. ఈ ప్రక్రియ దాదాపు నిలిచిపోయింది. ఇప్పటికైనా యూనివర్సిటీ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ ఆర్‌అండ్‌డీ విభాగాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని రీసెర్చ్ స్కాలర్లు కోరుతున్నారు.

నేడు ప్రేమికుల దినోత్సవం



ప్యార్‌ట్స్

రెండక్షరాలతో మొదలై.. రెండు మనసులను పెనవేసుకుని.. జంట జీవితాలను ముడిపెట్టే మహత్తర మంత్రం ప్రేమ. ఆరాధానా భావమో, ఆకర్షణా స్వభావమో ప్రేమ అనే మాటవింటే ఎవరికైనా ఉత్సాహం ఉరకలేస్తుంది. మనసు ఆనందలోకంలో తేలియాడుతుంది. ఆ అనుభూతి మనుషులకైనా, పక్షులకైనా ఒకేరకంగా ఉంటుంది. ఈ జంట చిలుకలు కూడా అంతే. ప్రేమలోని మధురానుభూతులను తనివితీరా ఆశ్వాదిస్తున్న ఈ 'ప్యార్'ట్స్ యనమలకుదురు కరకట్టలోని ఓ చెట్టుపై కనిపించాయి.

బందరు చేరిన సైకిల్ యాత్రికుడు

- పర్యావరణ హితం కోరుతూ 50వేల కి.మీ సైకిల్ యాత్ర

రసాయన వ్యర్థాలతో పర్యావరణ ముప్పు

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పనబాక కృష్ణయ్య
- జక్కంపూడిలో 60-40 వెంచర్ పరిశీలన

ముంతాజ్‌కు స్వచ్ఛాంధ్ర అవార్డు

- 5న కందుకూరులో సీఎం చేతులమీదుగా..

6లో

పంటకు కష్టం.. రైతుకు నష్టం

- కొనుగోలు లేక వచ్చినకాడికి తెగనమ్ముకుంటున్న పత్తి రైతులు
- మోపిదేవిలో పంటను దున్నేస్తున్న క్యాబేజీ రైతులు

8లో





కేంద్రమంత్రి గడ్కరీకి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ బాలశౌరి

రహదారుల విస్తరణకు సహకరించండి

» కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రహదారుల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని గురువారం కలిసి పలు అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. మచిలీపట్నం పోర్టు నుంచి జాతీయరహదారి-65ను కలుపుతూ 18.5కిలోమీటర్ల నాలుగులేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు ఇవ్వాలని ఎంపీ కోరారు. మంగినపూడిబీచ్ నుంచి పోర్టు వరకు 12కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. పెడన నుంచి గుడివాడ వయా హనుమాన్‌జంక్షన్, నూజివీడు వరకు జాతీయ రహదారి 216ని గుడివాడ పురపాలకసంఘం పరిధిలో 3.2కిలోమీటర్ల రహదారిని అభివృద్ధికి వినతిపత్రాలను అందజేశారు. గోదావరి బేసిన్‌లో సహజవాయువును వెలికి తీస్తున్నారని, ఈ రహదారులను అభివృద్ధి చేస్తే సహజావాయువుల రవాణాకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ఎంపీ వివరించారు. రహదారుల అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు ఎంపీ తెలిపారు.



వంద పడకలకు అప్‌గ్రేడ్ అయిన నందిగామ వైద్యశాల

వంద పడకలకు నందిగామ వైద్యశాల

నందిగామ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : నందిగామ ఏరియా వైద్యశాల సేవలు విస్తరించనున్నాయి. వంద పడకల వైద్యశాలకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కృషి ఫలితంగా ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న కలనెరవేరింది. నియోజకవర్గ కేంద్రమైన నందిగామ వైద్యశాలను దివంగత మంత్రి దేవినేని వెంకటరమణ హయాంలో అభివృద్ధి చేశారు. నాటి నుంచి రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. యాభై పడకలు ఉన్న వైద్యశాలను వంద పడకలు చేయాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ అమలు సాధ్యం కాలేదు. ఈక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యఆరోగ్య శాఖ మంత్రికి వంద పడకల అవసరాన్ని వివరించారు. దీంతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జిప్లస్-4 భవన నిర్మాణం కోసం రూ.34.48 కోట్లు కేటాయించింది. 60 వేల చదరపు అడుగుల భవనం నిర్మించనున్నారు. వైద్యశాలలో ఆధునిక వసతులతో పాటు అదనంగా 52 మంది సిబ్బందిని నియమించనున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం రోగులకు అందనుంది.

కన్నుల పండువగా నగరోత్సవం




పెడన, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : బ్రహ్మపురంలో జరుగుతున్న చౌడేశ్వరీదేవి జ్యోతిర్మహోత్సవాలు చివరి రోజైన గురువారం రాత్రి అమ్మవారి నగరోత్సవం (కత్తుల ఊరేగింపు) కన్నుల పండువగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై చౌడేశ్వరీ దేవిని అధిరోహింపచేసి మేళతాళాలు, బాణాసంచా కాల్పుల నడుమ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. అమ్మవారితో పాటు దేవాంగ యువకులు చెస్ట్‌బీటింగ్ (రక్తతర్పణం)కు వినియోగించిన కత్తులను ఊరేగించారు. బుధవారం మధ్యాహ్నం సుమారు 15వేల మందితో భారీ అన్నసమారాధన నిర్వహించగా.. ఉత్సవ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లతో ఉత్సవాలను విజయవంతం చేశారు.

మిక్ విద్యార్థికి రూ. 20 లక్షల ప్యాకేజీ



కంచికచర్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మిక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి రూ.20 లక్షల వార్షిక ప్యాకేజీ లభించింది. కాకినాడ పట్టణానికి చెందిన యడ్లపల్లి సతీష్ చంద్రచౌదరి మిక్‌లో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. అద్భుత ప్రతిభను ప్రదర్శించి, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం ద్వారా అగ్రశ్రేణి కంపెనీ వెస్టీజ్ లాబ్స్‌లో ఉద్యోగాన్ని పొందాడు. వెస్టీజ్ లాబ్స్ బ్లాక్‌చైన్ రంగంలో ప్రపంచంలో పేరొందిన సంస్థ అని ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ జి.సాయి చైతన్యకుమార్ తెలిపారు. సతీష్ చంద్ర రూ.20 లక్షల వార్షిక ప్యాకేజీతో ప్లేస్‌మెంట్ పొందటం పట్ల సీఈవో డి.పాండురంగారావు, కళాశాల యాజమాన్యం హర్షం వెలిబుచ్చారు.

ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా భుజంగనాయక్ నియామకం



పమిడిముక్కల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కూడేరుకు చెందిన బాణావత్ భుజంగనాయక్ రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రభుత్వ చేతగానితనాన్ని ఎండగడ తామన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి రాష్ట్ర చైర్మన్ రేమల్లె నవభారత్ రెడ్డి, ధనేకుల మురళీమోహన్, గిడుగు రుద్రరాజు, మొవ్వమోహన్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి బీఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలు

గుణదల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలో కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలు, టెన్త్, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి ఇబ్బందులు లేకుండా నగరంలో బీఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలు ఈనెల 13 నుంచి ఏప్రిల్ 3 వరకు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, భవానీపురం, వన్‌టౌన్, టూటౌన్, ఎస్.ఎన్.పురం, ఎ.ఎస్.నగర్, నున్న, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక, మాచవరం, గుణదల, పటమట పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వేట మొదలు

(5వ పేజీ తరువాయి)

గుడివాడ టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో సూత్రధారుడిగా ఉన్నారు. టీడీపీ కార్యాలయంపై తన అనుయాయులను ఉసిగొల్పారన్న ఆరోపణలు ఉన్నాయి. వీటిపైనా కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించనుంది. ఇదే జరిగితే కొడాలి నాని అరెస్టు కాక తప్పదు. అలాగే, టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ఘటనలో దేవినేని అవినాశ్‌కు, టీడీపీ నేతలను ఇష్టానుసారంగా బూతులు తిట్టిన వెలంపల్లి శ్రీనివాసరావు కూడా తర్వాత లిస్టులో ఉన్నారు.

చరిత్రలోకి వెళితే..

క్లైదియా చక్రవర్తి రోమ్‌ను పరిపాలిస్తున్న రోజులవి. సామ్రాజ్య విస్తరణలో భాగంగా యువకులెవరూ ప్రేమించకూడదని, పెళ్లి చేసుకోరాదని రాజు శాసనం చేశాడు. ఆయన వద్ద పనిచేసే వాలంటైన్ క్రైస్తవ ప్రవక్త.. 'ప్రేమ' ఎంతో గొప్పదని సమాజంలో పెచ్చురిల్లిపోతున్న చెడును 'ప్రేమ' అనే ఆయుధంతో జయించవచ్చని.. అందరూ ప్రేమ కలిగి జీవించాలని బోధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో యువతీయువకులను ప్రోత్సహిస్తూ ప్రేమ జంటలకు రాజుకు తెలియకుండా పెళ్లిళ్లు కూడా చేయించేవాడు. రాజుకు ఈ విషయం తెలిసి అతడికి ఉరి శిక్ష విధించి జైల్లో పెట్టించాడు. అక్కడ జైలు అధికారి కుమార్తె ఆస్ట్రియస్ అంధురాలు. ఆమె వాలంటైన్‌తో పరిచయం పెంచుకుని మాట్లాడుతూ ఉండేది. తర్వాత వాలెంటైన్ ప్రార్థనల ద్వారా ఆమెకు కళ్లు తెప్పించాడు. ఉరి శిక్షను అమలు చేసే ముందురోజు వాలెంటైన్ ఆస్ట్రియస్‌కు 'లవ్ ఫ్రమ్ యువర్ వాలెంటైన్' అని ఒక ఉత్తరం రాసి సంతకం చేసి ఇస్తాడు. ఆ మరుసటి రోజే వాలెంటైన్‌ను ఉరి తీస్తారు. ప్లాస్నియాలో వాలెంటైన్‌ను సమాధి చేశారు. ఆ తర్వాత 1537లో ఇంగ్లండ్ రాజు కింగ్ హెన్రీ సెవెన్ ఫిబ్రవరి 14ను 'వాలంటైన్స్ డే'గా అధికారికంగా ప్రకటించారు. నాటి నుంచి ఫిబ్రవరి 14ను ప్రేమికులు 'వాలంటైన్స్ డే'గా జరుపుకుంటున్నారు. రోమన్ దేవత వీనస్‌కు ఎర్రని గులాబీలు అంటే చాలా ఇష్టం. అందుకే ప్రేమికులు ఎర్రని గులాబీలను ప్రేమకు చిహ్నంగా ప్రియురాలికి ఇచ్చి వారి ప్రేమను వ్యక్తపరుస్తూ ఉంటారు.

నేడు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా..

ప్రేమతో.. గెలిచారు!



ప్రేమ.. రెండు అక్షరాలతో మొదలయ్యే అనుబంధం.. రెండు హృదయాలను కలిపేది.. అది వివాహ బంధంతో ముడిపడి వైవాహిక జీవితంలో ఆనందాలను పంచుకుంటూ ఒకరి కోసం ఒకరు అనేలా.. జీవించిడమే నిజమైన ప్రేమకు నిదర్శనం. కుల, మతాలు వేరైనా.. కుటుంబపెద్దలు కాదన్నా.. తమ ప్రేమ గొప్పదని నిరూపించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు వీరు.. ప్రేమికుల రోజు 'వాలంటైన్స్ డే' సందర్భంగా అలాంటి కొన్ని జంటల మధురానుభూతులు వారి మాటల్లోనే..



ప్రభు సన్నిధిలో తొలి పరిచయం..

– విస్సన్నపేట ఏవో జి.రాజలక్ష్మి, ఏలియా జాక్సన్ దంపతులు

ఆయన ఫేమస్ గిటార్ ప్లేయర్. నేను అగ్రికల్చర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నా.. ఓ సభలో ప్రభు సన్నిధిలో పరిచయమైంది. అది మా మధ్య ప్రేమగా చిగురించి పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నాం. మాకు మూడేళ్ల పాప. చాలా సంతోషంగా ఉన్నాం.

పదేళ్ల నాటి ప్రేమ కథ మాది..

– బంకా బాబూరావు, శివ నాగమణి



2014లో నంద్యాల బ్యాంక్ పరీక్షకు కోసం కోచింగ్ సెంటర్లో ఇద్దరం కలిసి చదివాం. తర్వాత పంచాయతీ కార్యదర్శిగా దుందిరాలపాడులో నాకు ఉద్యోగం లభించింది. అదే గ్రామానికి చెందిన బాబూరావుతో పరిచయం పెరిగి ప్రేమగా మారింది. అప్పట్లోనే పెద్దలను ఎదిరించి 2016లో వివాహం చేసుకున్నాం. వైవాహిక జీవితం హ్యాపీగా సాగుతోంది. ఇప్పుడు ఆయన దుందిరాలపాడు గ్రామ సర్పంచ్.

పెద్దలను ఒప్పించి ఒక్కటయ్యాం

– సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, సుజాత



కులాలు వేరైనా మూడేళ్ల ప్రేమతో ఒక్కటై కుటుంబ పెద్దలను ఒప్పించిన మూడుముళ్ల బంధం మాది. మా ప్రేమ కథ అంతా తిరుపతిలోనే సాగింది. వ్యాపారం నిమిత్తం మా కుటుంబం 1990లో తిరుపతికి వెళ్లింది. అక్కడ సుజాత కుటుంబసభ్యులతో పరిచయం ఏర్పడింది. ఎస్వీ యూనివర్సిటీలో ఎంఎస్సీ జువాలజీ చదువుతున్న సుజాతతో పరిచయం పెరిగి మూడేళ్ల పాటు ప్రేమించుకున్నాం. తర్వాత మా ప్రేమను పెద్దలకు చెప్పి ఒప్పించాం. 1993 మే 1న తిరుపతిలోనే కులాంతర వివాహం చేసుకున్నాం. ఇప్పుడు మాకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు బొండా సిద్ధార్థ కూడా ప్రేమించిన యువతితో కులాంతర వివాహం చేసుకోవడం విశేషం.

మతాలు వేరైనా.. ప్రేమతో ఒక్కటిగా

– చిలక నాగేశ్వరరావు, షేక్ తారాబీ



మతాలు వేరైనా.. మనసులు కలిశాయి. ఇరువైపులా పెద్దలను ఒప్పించారు. మనువు చేసుకున్నారు. జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమించారు. జీవన సాఫల్యాన్ని పొందారు. పెదవి విరిచిన వారి చేతనే భళా అనిపించుకున్నారు.

ఆర్టీసీలో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్‌గా చిలకా నాగేశ్వరరావు, మంగొల్లు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తారాబీల ప్రేమ కథ అక్కడే ప్రారంభమైంది. నందిగామ కేవీఆర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో ఒకరికొకరు ఇష్టపడ్డారు. ఇద్దరి మతాలు వేరు కావటంతో పెద్దలు వారి పెళ్లికి తొలుత ఇష్టపడలేదు. తర్వాత వారిని ఒప్పించి ఒక్కటయ్యారు. నాగేశ్వరరావు ఆర్టీసీలోను, తారాబీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తున్నారు. పిల్లలను ఉన్నత విద్యావంతుల్ని చేశారు. కుమారుడు వినయ్‌తేజా యూఎస్‌లో ఎంఎస్ చేసి అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. కుమార్తె అలేఖ్య తేజా (గీతాంజలి) కెనడాలో ఎంఎస్ చేసింది.

మా ప్రాంతాలు వేరైనా..

– షేక్ నాగసైదా, గంటా ఆలివేలు

ఉద్యోగరీత్యా జగ్గయ్యపేట వచ్చాను. స్థానిక స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం వచ్చింది. స్వగ్రామం విజయనగరం జిల్లా పార్వతీపురం. పట్టణానికి చెందిన షేక్ నాగసైదాతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటామని పెద్దలకు చెప్పాం. తొలుత సుముఖత వ్యక్తం చేయకపోయినా.. కుటుంబసభ్యులు, బంధువులను కలిసి ఒప్పించాం. వారి అనురాగానికి గుర్తుగా షేక్ సుమయ కౌశర్ (7), తైమూర్ ఆలీ (5)లు కుమారులు పుట్టారు. పోలీసు ఉద్యోగం చేసుకుంటు, కుటుంబాన్ని చూసుకోవటంలో భర్త సహకారం ఎంతో ఉంది. (ఆంధ్రజ్యోతి-విజయవాడ)



రసాయన వ్యర్థాలతో పర్యావరణ ముప్పు

» పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పనబాక కృష్ణయ్య

» జక్కంపూడిలో 60-40 వెంచర్ పరిశీలన

విజయవాడ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జక్కంపూడి గ్రామంలో రసాయన వ్యర్థాలను డంప్ చేసి గాలి, భూమిని కలుషితం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పనబాక కృష్ణయ్య హెచ్చరించారు. ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలోని 60-40 వెంచర్‌లో క్రాప్స్ బయో కెమికల్ సంస్థకు చెందిన రసాయన వ్యర్థాలు డంపింగ్ చేసిన నేపథ్యంలో వాతావరణ కలుషితంపై స్పందించిన పనబాక కృష్ణయ్య గురువారం ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీనివాస్‌తో కలిసి రసాయన వ్యర్థాలు డంపింగ్ జరిగిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్ లేఅవుట్ కమిటీ చైర్మన్ అక్కడి పరిస్థితులను వివరించారు. 135 ఎకరాలకు గాను సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో రసాయన వ్యర్థాల డంపింగ్ జరిగిందని, భూములు కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంచర్‌లోకి వెళ్లే పరిస్థితి కూడా లేదని గ్రామంలో గాలి, నీరు కలుషితమై మూగజీవాలపై ప్రభావం చూపుతోందని వివరించారు. దీనిపై స్పందించిన చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ, ఇప్పటికే క్రాప్స్ కంపెనీని మూయించడం జరిగిందని, రసాయనాల డంపింగ్ కాంట్రాక్ట్ తీసుకున్న జగ్గయ్యపేట కంపెనీపై కూడా చర్యలు ఉంటాయన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, సాంకేతిక నిపుణుల ద్వారా ఈ ప్రాంతంలో గాలి, నీరు, భూమి ఎంత వరకు కలుషితమైందో సర్వే చేయిస్తామన్నారు. కంపెనీ నుంచి నష్టపరిహారాన్ని ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యటనలో లేఅవుట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ధనేకుల వెంకటసుబ్బారావు, ఏఎల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



రైతులు, వెంచర్ కమిటీతో మాట్లాడుతున్న పనబాక కృష్ణయ్య

ముంతాజ్‌కు స్వచ్ఛాంధ్ర అవార్డు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

» 15న కందుకూరులో సీఎంచే ప్రదానం

» స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సీఈవో దశరథరామిరెడ్డి నుంచి ఫోన్

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం గాంధీనగర్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు ముంతాజ్‌బేగంకు ఈనెల 15న కందుకూరు మార్కెట్ యార్డులో సీఎం చంద్రబాబు స్వచ్ఛాంధ్ర అవార్డు అందించనున్నారు. సాధారణంగా అవార్డుకు సంబంధిత వ్యక్తి ప్రభుత్వానికి ఆయా శాఖల ద్వారా దరఖాస్తు చేసుకుంటారు. అయితే ముంతాజ్ బేగం స్వచ్ఛాంధ్ర అవార్డుకు దరఖాస్తు చేయలేదు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ఫిబ్రవరి 1న 'మిద్దె తోట-ఆరోగ్యానికి కోట' శీర్షికతో ప్రచురించిన కథనానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ స్పందించింది. రిటైర్డు టీచరు ముంతాజ్ బేగంకు కార్పొరేషన్ సీఈవో దశరథ రామిరెడ్డి స్వయంగా ఫోన్ చేశారు. కందుకూరులో మూడో శనివారం ఉదయం 11 గంటలకు మార్కెట్ యార్డులో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు, జ్ఞాపిక, శాలువా అందుకోవాలని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ బాపిరాజు గురువారం ఉదయం ముంతాజ్‌బేగం మిద్దెపై పెంచుతున్న తోటను పరిశీలించారు. అవార్డును అందుకోవాలని కార్పొరేషన్ తరపున ఆమెను ఆహ్వానించారు. కాగా రాష్ట్రంలో కేవలం ఇద్దరికి మాత్రమే ఈ అవార్డు దక్కనుంది. ముంతాజ్‌బేగంతో పాటు పార్వతీపురంలో ఆశ్రమం నిర్వహిస్తున్న రిటైర్డు ఎంపీడీవో ఎనిగళ్ల పద్మజ ఉన్నారు.



మిద్దెపై తోటను తిలకిస్తున్న కమిషనర్ బాపిరాజు

బందరు చేరిన సైకిల్ యాత్రికుడు

పర్యావరణ హితం కోరుతూ 50వేల కి.మీ సైకిల్ యాత్ర

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు, ఆరోగ్యవంతంగా జీవించేందుకు సైకిల్ యాత్ర ఎంతో అవసరమని మునిసిపల్ మాజీచైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. నెల్లూరు నుంచి భారతదేశంలో 50 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేస్తూ మచిలీపట్నంకు గురువారం వచ్చిన సైకిల్ యాత్రికుడు పెంచల చైతన్యను గురువారం కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు తదితరులతో కలిసి చైతన్యను సత్కరించారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్రికుడు చైతన్య మాట్లాడుతూ, నెల్లూరు నుంచి గుజరాత్ రాష్ట్రంలోని పాకిస్తాన్ సరిహద్దు వరకు 15 రోజుల పాటు 3830 కిలోమీటర్ల యాత్ర చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్యమంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 2022 మే 16న నెల్లూరు నుంచి కన్యాకుమారి వరకు 1500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశానన్నారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఎం ఫార్మసీ చేసి ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న చైతన్య ఈ యాత్రను చేస్తున్నానన్నారు.



సైకిల్ యాత్రికుడు పెంచల చైతన్యను సత్కరిస్తున్న మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు



రీసెర్చ్ విభాగంలో గందరగోళం

(5వ పేజీ తరువాయి)

సమాధానం చెప్పేవారే కరువయ్యారు. పరిశోధనలు పూర్తిచేసిన స్కాలర్లు.. శాసనసభ్యులు, మంత్రులతో చెప్పించుకుని పీహెచ్‌డీలు ఇప్పించాలని యూనివర్సిటీ అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఫైళ్లు కనిపించకుండా తామేమీ చేయలేమని అధికారులు సాచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే తమ పరిశోధనలు పూర్తిచేసిన 10 మందికిపైగా స్కాలర్స్ తమ థీసిస్‌లను సమర్పిస్తామంటున్నారు. అయితే, వీరికి సంబంధించిన ఫైళ్లు మాయం కావడంతో ఏం చేస్తారో చెప్పకుండా జాప్యం చేస్తూ వస్తున్నారు. తన ఫైళ్లు మాయం కావడంపై రంజిత్ అనే స్కాలర్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో అతడికి గుట్టుచప్పుడు కాకుండా పీహెచ్‌డీ అందజేశారు. కృష్ణా యూనివర్సిటీ, ఆంధ్రా లయోల కళాశాల అధికారుల మధ్య పరిపాలనాపరమైన విభేదాలు వచ్చాయి. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే రెండేళ్లుగా కళాశాలలను నడుపుతున్నారని, త్వరగా అటానమస్ అనుమతులు తీసుకోవాలని యూనివర్సిటీ అధికారులు.. లయోలా కళాశాలకు ఇటీవల నోటీసులు జారీ చేశారు. కానీ, ఈ కళాశాలలో ఫిజిక్స్ కెమిస్ట్రీ విభాగాల్లో రీసెర్చ్ స్కాలర్స్ ఆరుగురు పరిశోధనలు చేసుకునేందుకు ఖాళీలు ఉన్నాయని యూనివర్సిటీ అధికారులే చూపిస్తున్నారు. దీంతో ఆరుగురు స్కాలర్స్ దరఖాస్తు చేసుకున్నారు. కృష్ణా యూనివర్సిటీ నుంచి అనుమతులు తీసుకోని లయోలా కళాశాలకు రీసెర్చ్ విభాగంలో మాత్రం అనుమతులు ఉన్నట్టుగా చూపడం ఏమిటనే ప్రశ్నలు వస్తున్నాయి.

అడ్డంగా దొరికారు

(5వ పేజీ తరువాయి)

చేయాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రూ.అరకోటి ఎరవేస్తే ఖర్చు తగ్గుతుందన్న కోణంలో సత్యవర్ధన్‌ను తెలివిగా ప్రలోభపరిచారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా సత్యవర్ధన్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంతో ఊహించని ట్విస్ట్ నెలకొంది. దీంతో కేసు నుంచి తప్పించుకున్నామని వంశీ అండ్ గ్యాంగ్ అనుకుంది. కానీ, అనవసరంగా జోక్యం చేసుకుని అదే కేసులో ఇరుక్కుపోయింది. వంశీ పీకల్లోతు కూరుకుపోయారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారని, భయపెట్టారన్న ఫిర్యాదులు కుటుంబ సభ్యుల నుంచి కూడా రావటంతో వంశీ పోలీసుల వలలో పడ్డారు. దీంతో కేసును మరింత జటిలం చేసుకోవటంతో పాటు మరిన్ని నేరాభియోగాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వంశీమోహన్‌పై గురిపెట్టిన పోలీసులకు మరింత సులువుగా మారింది.

మరో రెండు కేసులు సిద్ధం

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్టయిన వల్లభనేని వంశీమోహన్‌పై మరో రెండు కేసులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. 2019 ఎన్నికలకు ముందు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు ఇదివరకే నమోదైంది. ఆ కేసును రీ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరుతున్నారు. 2019లో ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో వంశీ నియోజకవర్గంలో మూడు మండలాల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చారు. స్థలం ఎక్కడో చూపకుండా అప్పట్లో పట్టాలు ఇచ్చారు. ఈ వ్యవహారం ఎన్నికలయ్యాక వెలుగుచూసింది. బాపులపాడు మండలంలో వెలుగుచూసిన నకిలీ ఇళ్ల పట్టాల ఉదంతం గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో కూడా ఉందని తేలింది. తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఈ పట్టాలిచ్చారన్నది అభియోగం. ఈ నేపథ్యంలో అప్పట్లో బాపులపాడు తహసీల్దార్ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. ఈ కేసు ఉదంతం తర్వాతే వంశీమోహన్ జగన్ దగ్గరకు చేరారు. దీంతో కేసు మరుగున పడిపోయింది. గన్నవరం ఎమ్మెల్యే డిమాండ్‌తో ఈ కేసు రీ ఓపెన్ చేసే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే, అనుమతులు లేకుండా రూ.210 కోట్ల మేర మట్టిని అక్రమంగా తరలించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కూడా నిర్ధారించినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. వంశీ తప్పించుకోకుండా ఉండేందుకు కేసులన్నీ బనాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

అక్రమాలపై నిఘా

ఓపక్క వల్లభనేని వంశీమోహన్‌ను కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చిన క్రమంలోనే ప్రభుత్వాసుపత్రి సమీపంలో నిఘా వర్గాల అత్యున్నత అధికారులు భేటీ అయ్యారు. రెండు జిల్లాల్లో వంశీ అరాచకాలేంటి? వాటికి సంబంధించి ఫిర్యాదులు వచ్చాయా? వంటి వివరాలను సేకరించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వంశీ వ్యాపార కార్యకలాపాలు ఏంటి? వంశీ అనుచరులు, వారిపై ఉన్న వివాదాలు వంటి వాటిపై కూడా ఆరా తీస్తున్నారు.

హైడ్రామా

(5వ పేజీ తరువాయి)

తీసుకొచ్చే మార్గాన్ని పరిశీలించారు. వంశీ ఉన్న వాహనాలు ఏ సమయానికి ఏ ప్రాంతాన్ని దాటాయో నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకున్నాయి. వంశీని ఏ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తారన్న దానిపై రకరకాల ప్రచారాలు సాగాయి. పటమట పోలీసులు కేసు నమోదు చేశారు కాబట్టి నేరుగా అక్కడికే తీసుకొస్తారని భావించారు. దీంతో పటమట పోలీస్‌స్టేషన్ వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడికి వైసీపీ నేతలు తలశిల రఘురాం, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ చేరుకున్నారు. కొద్దిసేపు అక్కడి పరిస్థితిని పరిశీలించుకుని వెళ్లిపోయారు. నగరంలోకి వంశీని తీసుకొచ్చాక వాహనాలను భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆయన్ను అక్కడే ఉంచుతారని అంతా భావించారు. తర్వాత కొద్దిసేపటికి వాహనం మార్చి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అక్కడ వైసీపీ నేతలు, వంశీ న్యాయవాదులు భారీగా చేరుకున్నారు. హైదరాబాద్ నుంచే వంశీ భార్య పంకజశ్రీ కారులో కాన్వాయ్ వెంట వచ్చారు. నందిగామ వద్ద పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. తర్వాత నేరుగా ఆమె కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. వంశీతో మాట్లాడాక ఆమెను బయటకు పంపేశారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 450

విద్యావేత్త ఆలపాటిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం బలపరచిన విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు కోట వీరబాబు కోరారు. వీరవల్లి, వేలేరు హైస్కూళ్లలోని ఓటర్లను, గ్రామంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను గురువారం ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయికల్యాణిలతో కలిసి అభ్యర్థించారు. ఆలపాటికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, పుట్టా సురేష్, పిల్లా రామారావు, మండాది రవీంద్ర, అమృతపల్లి సూర్యనారాయణ, కాకరాల శ్రీధర్, రాఘవేంద్రరావు, హెచ్ఎం నిర్మల, విజయ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కోట వీరబాబు, ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు

పారిశుధ్యంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఉయ్యూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు నగరపంచాయతీ, గ్రామాల్లో కలక్టర్ డీకే బాలజీ గురువారం ఉదయం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీచేశారు. కాటూరువెళ్లి రోడ్లను పరిశీలించి చెత్తసేకరణపై ఆరా తీశారు. ఇంటింటా చెత్తసేకరణకు సిబ్బంది వస్తున్నారా, రోడ్లు శుభ్రపరచి చెత్తకుప్పలు తీస్తున్నారా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సంపద కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో పారిశుధ్య పనుల తీరుపై సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం కలవపాముల, కడవకొల్లులో పర్యటించారు. పారిశుధ్య పనులు సక్రమంగా లేకపోవడం, చెత్త సేకరణ జరగకపోవడంతోపాటు సంపద తయారీకేంద్రం నిర్వహణలోకి రాకపోవడంపై అయా గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి పర్యటన సమయానికి ఇటు వంటివి పునరావృతం కాకుండా చూడాలని ఉద్యోగులను హెచ్చరించారు. అనంతరం గండిగుంట కాటూరు రోడ్డులో ఇళ్లకు వెళ్లి చెత్త సేకరణపై ఆరాతీయగా పంచాయతీ సిబ్బంది రావడం లేదని తెలుసుకుని కార్యదర్శి కుమార్‌ను ప్రశ్నించారు. పారిశుధ్య సిబ్బంది లేకపోవడంతో నిర్వహణ ఇబ్బంది అవుతుందని, గ్రామ పరిధిలో జాతీయ రహదారి వెంబడి చెత్త వేస్తున్నారని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని కలెక్టర్‌కు వివరించగా, జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ అన్నారు. ఎంపీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, కాటూరు కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.



తడి , పొడి చెత్త సేకరణపై పారిశుధ్య కార్మికులను ఆరాతీస్తున్న డీకే బాలాజీ

వైభవంగా శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ

పెనమలూరు, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): పోరంకిలో వందేళ్ల చరిత్రగల భవ్యరామాలయం స్థానే నూతన ఆలయాన్ని నిర్మించి అందులో గురువారం శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజ స్తంభ, శిఖర ప్రతిష్ఠనూ వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీసీతాలక్ష్మణా ఆంజనేయ సమేత కోదండరామస్వామి ఆలయంలో ఐదు రోజులుగా జరుతుగున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం చివరి రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల రాకతో పోరంకి ఆధ్యాత్మిక శోభను సంతరించుకొంది. కార్యక్రమం అనంతరం పదిహేను వేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ధ్వజస్తంభం తొడుగుకు చెక్క. రామకృష్ణ రెండున్నర లక్షలు, తోటకూర సాంబశేవరావు, నాగమల్లేశ్వరి దంపతులు రూ.లక్ష కమిటీ సభ్యులకు అందించారు. సీఐ వెంకటరమణ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.



పోరంకి భవ్య రామాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ

ఉచిత వైద్య శిబిరాలు రేపు

గన్నవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జున విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 15న ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దాసరి మాధవీలత గురువారం తెలిపారు. గుండె, మెదడు, జీర్ణకోశ, శ్వాసకోశ, ఎముకలు, స్త్రీ ప్రసూతి, దంత వ్యాధులకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

ఉంగుటూరు : ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఈనెల 15వతేదీన 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.పరదేశి తెలిపారు. వివరాలకు 8333993014లో సంప్రదించాలని ఈడీ సూచించారు.

లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

గన్నవరం: విశ్రాంత ఉద్యోగులు ఈ నెల 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని ఆ సంఘ అధ్యక్షుడు ఆవుటపల్లి మోహనరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

కంకిపాడు : ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. పునాదిపాడు గ్రామానికి చెందిన కొండ వెంకటేశ్వరరావు అదే గ్రామానికి చెందిన వేణుల మధ్య గురువారం ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వెంకటేశ్వరరావును వేణు తన జేబులో ఉన్న బైక్ తాళంతో గాయపరిచాడు. దీంతో గాయాలపాలైన వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

గన్నవరం: కేసరపల్లి శివారు వెంకట నరసింహాపురం కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో పని చేస్తు న్న ఉపాధ్యాయుడు పాము ఏలియను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయుడు ఏలియను చెక్ బౌన్స్ కేసులో జనవరి 27 మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేసి 28న నెల్లూరు మొబైల్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ నెల 6వ తేదీ వరకు జైలులో ఉన్నాడని విద్యాశాఖ అధికారులకు సమాచారం క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతి లేకుండా జిల్లా దాటి ఎటు వెళ్లకూడదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జనవరి 28 నుంచి సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పికెటింగ్‌లు ఏర్పాటు

గన్నవరం: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అరెస్టుతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ గన్నవరం పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ బీవీ శివప్రసాద్ గన్నవరం పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల పలు గ్రామాల్లో సిబ్బందితో పికెటింగ్‌లు ఏర్పాటు చేసి అందరిని అప్రమత్తం చేశారు.

వర్మీ కంపోస్టు తయారీకి సన్నాహాలు

హనుమాన్‌జంక్షన్,ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి నిరుపయోగంగా పడిఉన్న బాపులపాడు చెత్త సంపద(ఎస్‌డబ్ల్యూపీసీ) కేంద్రంలో ఎట్టకేలకు వర్మీ కంపోస్టు తయారీకి సన్నాహాలు చేపట్టారు. 2014లో అప్పటి టీడీపీ హయాంలో పంచాయతీలకు సంపద సృష్టించే లక్ష్యంతో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టుగా, ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి పంచాయతీకి ఆదాయ వనరుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఆలక్ష్యానికి గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలన్నీ మూలన పడ్డాయి. బాపులపాడు మండల కేంద్రంలో దాదాపు రూ.25లక్షలుతో ఏర్పాటు చేసిన కేంద్రం కూడా మూలనపడింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించడంతో పంచాయతీ అధికారులు వాటిపై దృష్టి పెట్టారు. కలెక్టర్ ఆదేశాలతో వర్మీ కంపోస్టును తయారు చేయడానికి అవసరమైన చర్యలు గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్ణేశ్వరి చర్యలు చేపట్టారు. చెత్త తగలబడి బూడిదగా మారడంతో కొండలా పేరుకుపోయింది. ఆ మట్టిని ఖాళీ చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఘన వ్యర్థాల నుంచి ప్లాస్టిక్, ఇనుము, రబ్బరు వేరు చేసి మార్కెట్‌లో విక్రయించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఎంపీడీవో జోగేశ్వరరావు కేంద్రాన్ని గురువారం సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. కేంద్రాన్ని త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.



ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో జోగేశ్వరరావు

యునిక్ ఐడీ నమోదుతో రైతుకు చేరువగా సేవలు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి పద్మావతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సాగు భూమి ఉన్న ప్రతి రైతు 11 అంకెలున్న విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ ఐడీ) పొందాలని, దీని వల్ల ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, రాయితీలు అందుతాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పద్మావతి సూచించారు. రంగన్నగూడెంలోని రైతు సేవా కేంద్రంలో యునిక్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏవో భవానీతో కలిసి గురువారం పరిశీలించారు. రైతులకు యునిక్‌ఐడీ రిజిస్ట్రేషన్ విధానాన్ని క్షేత్రస్థాయిలో వివరించారు. అధార్‌కార్డు తరహాలో ప్రతి రైతుకు స్థానిక ఆర్బీకే(రైతు సేవా కేంద్రాల్లో) పట్టాదారు పాసుపుస్తకం, అధార్‌కార్డు, ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన ఫోన్‌తో యునిక్ ఐడీ పొందవచ్చని సూచించారు. యునిక్ ఐడీ ద్వారానే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్రీకరణ పనిముట్ల సబ్సిడీ, వంటి పథకాలు పొందుతారని వివరించారు. కార్యక్రమంలో వీహెచ్ఏ సంధ్య, ఎంపీటీసీ సభ్యుడు పుసులూరి లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.



నమోదు వివరాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి పద్మావతి



పొణుకుమాడు బీటీ అప్రోచ్‌రోడ్డు నాడు



పొణుకుమాడు బీటీ అప్రోచ్‌రోడ్డు నేడు

గోతుల రోడ్డుకు మోక్షం

ఉంగుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలో కొన్నేళ్లుగా ఎలాంటి మరమ్మతులకు నోచుకోని రోడ్లకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం చొరవతో మోక్షం కలిగింది. గత ఐదేళ్లుగా గోతులతో నిండిన రోడ్లపై రాకపోకలు సాగించలేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంరోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించి రోడ్లకు మరమ్మతులు చేస్తుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఉంగుటూరు-ఆత్కూరు ఆర్అండ్‌బీ రహదారిపై పొణుకుమాడులోకి వెళ్లే బీటీ అప్రోచ్‌రోడ్డు పదేళ్లుగా ఎలాంటిమరమ్మతులకు నోచుకోక అధ్వానంగా మారింది.ప్రజలు, పంట ఉత్పత్తులు తరలించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ రో డ్డుకు మరమ్మతులు చేయించమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆయన రూ.50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయించారు. యుద్ధప్రాతిపదికన బీటీ అప్రోచ్ రోడ్డు నిర్మాణపనులను పూర్తిచేయటంతో గ్రామస్థులు అభినందిస్తున్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం : డీఈవో

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ గోల్డెన్ పీరియడ్ లాంటిదని మంచిగా చదువుకుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె.రామారావు సూచించారు. వీరవల్లిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన గీతాంజలి స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గీతాంజలి విద్యా సంస్థ స్థాపించిన నాటి నుండి 25ఏళ్లుగా ఎంతో మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేసిన విద్యాబోధన గురించి ప్రిన్సిపాల్ మన్మోహన్ వివరించారు. చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాలాసింగ్, సర్పంచ్ పిల్లా అనిత, సీఐ సత్యన్నారాయణ, లంక సురేంద్ర మోహన బెనర్జీ, గుండపనేని ఉమావరప్రసాద్, ఎస్సై శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, ప్రసాద్, గౌరి పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న రామ్‌బాలాసింగ్

ప్రొద్దుటూరు జెడ్పీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ఎస్ఎంసీ చైర్మన్ పి. నాగమణి

కంకిపాడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సెంట్రల్ జోన్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం ఆనందంగా ఉందని ఎస్ఎంసీ చైర్మన్ పి.నాగమణి అన్నారు. ఆమె మాట్లాడుతూ 11, 12వ తేదీన అవనిగడ్డ జెడ్పీ పాఠశాలలో జరిగి గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు వాలీబాల్‌లో ప్రథమ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు కె. షైనశ్రీ, ఎం. జ్ఞానేశ్వరి, పి.వాగ్దేవి, ఎ.వైష్ణవి, కె.జయశ్రీ, కె.శైలజ, కె.మౌనిక, పి.యోగశ్రీలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అరుణకుమారి, వై.బుల్లియ్య, పీడీ వీరంకి రమేష్ పాల్గొన్నారు.

కల్యాణ వేదిక నిర్మాణానికి విరాళాలు

గన్నవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పాత గన్నవరంలోని తిరుపతమ్మతల్లి కల్యాణ వేదిక నిర్మాణానికి కొమ్మరాజు శేషగిరిరావు జ్ఞాపకార్థం వారి కుమారులు వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, రామరజిత దంపతులు, శ్రీధర్, మయూరి దంపతులు రూ.50,116 విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు గురువారం అందజేశారు. అలాగే నర్రా శివరామకృష్ణరావు, శకుంతల దంపతులు, లావు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి మనవుడు నర్రా గవాస్కర్ రూ.50వేలు, నర్రా సురేష్, ధనలక్ష్మి దంపతులు రూ.50,116, పెడసనగంటి సురేంద్రకుమార్, రామేశ్వరీ దంపతులు రూ.25,116, ఆవుటపల్లి శాంతకుమారి రూ.10వేలు విరాళాలను అందజేశారు.

వల్లభనేని వంశీ... నీ పాపం పండింది

గుణదల, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): వల్లభనేని వంశీమోహన్ చేసిన నీచరాజకీయాల పాపం నేటికి పండిందని విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు అన్నారు. ప్రసాదంపాడులోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కర్మసిద్ధాంతం ప్రకారం ఎవరు చేసిన కర్మ వారే అనుభవించాలన్నారు. నబిగాని కొండ, కొల్లా ఆనంద్, సర్నాల బాలాజీ, పొదిలి లలిత, నెక్కటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు: బరితెగించి గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని తగులబెట్టించిన వల్లభనేని వంశీ పాపాలు పండాయని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. పోలీసులు వల్లభనేని వంశీని గురువారం అరెస్టు చేసిన సందర్భంగా దుబాయిలో ఉన్న బోడె ప్రసాద్ స్పందనను ఆంధ్రజ్యోతి ప్రతినిధి కోరగా ఆయన పైవిధంగా స్పందించారు.

బరితెగించి అకృత్యాలకు పాల్పడ్డ వల్లభనేని వంశీ లాంటివారు ఎప్పటికయినా చట్టం ముందు నిలబడాల్సిందేనని రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోరంకి టీడీపీ కార్యాలయంలో వంశీ అరెస్టుపై విలేకరులతో మాట్లాడారు. కంకిపాడు ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జనసేన తాతపూడి గణేష్, పెనమలూరు టీడీపీ అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, టీడీపీ కృష్ణా జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, కుర్రా నరేంద్ర పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: అధికార మదంతో ఎస్సీలు, మహిళలపై అమానవీయంగా మానసిక దాడులతో పాటు అక్రమంగా మైనింగ్ చేస్తూ అడిగిన వారిపై భౌతిక దాడులు, దౌర్జన్యాలు చేయించిన మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌తో గన్నవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలు నెలకొంటాయని టీడీపీ నేతలు కోట వీరబాబు, ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. వీరవల్లి టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.పిల్లా రామారావు, మజ్జిగ నాగరాజు, మండాడి రవీంద్ర, లంక అజయ్‌కుమార్, ఈలప్రోలు నళినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాపం పండిందని టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు అన్నారు. కొంత మంది వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులని చెబుతున్నారని, టీడీపీ కార్యలయంపై వంశీ తన అనుచరులు, బ్లేడు బ్యాచ్, రౌడీ మూకలను తీసుకువచ్చి, దాడి చేసి, వాహనాలు దగ్ధం చేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు.టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి సురేష్, చీమలదండు రామకృష్ణ, చిక్కవరపు నాగమణి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అరెస్టు చేయడంపై తెలుగు యువత నాయకులు గురువారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. చట్టం ఎప్పుడు తన పని తాను చేసుకుంటూ పోతుందని వారు చెప్పారు. ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకూరి మధు, సూర్య పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యం

ఉంగుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాల్లో 3నుంచి 6ఏళ్ల లోపు పిల్లలకు బలవర్ధకమైన పోషకాహారంతోపాటు, నాణ్యమైన ప్రీస్కూల్ విద్యను అందించటమే లక్ష్యంగా మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ పోషణ్ బీ - పఢాయి బీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందని జిల్లా నోడల్ ఆఫీసర్ పి.భానుమతి అన్నారు. ఉంగుటూరు జెడ్పీహైస్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక, సామాజిక, కళాత్మక అభివృద్ధితోపాటు రక్తహీనత, పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్వాడీ కేంద్రాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో పి.వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్లు బి.పద్మాదేవి, ఎల్.దుర్గాదేవి, పాఠశాల హెచ్ఎం చోరగుడి అనిత తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు : శాస్త్రీయ పరిజ్ఞానంతో చిన్నారులను తీర్చిదిద్దాల్సిన అవసరముందని శిశు సంక్షేమ శాఖ అధికారి బేబి సుకన్య అన్నారు. శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలు పోషణ బీ - పఢాయి బీ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. సీడీపీవో సుకన్య మాట్లాడుతూ 3 - 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఎలా బోధించాలి, మేధాశక్తి ఎలా పెంచాలని అన్న దానిపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సూపర్‌వైజర్లు ఎన్.అన్నామణి, లత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా నోడల్ ఆఫీసర్ పి.భానుమతి

గన్నవరం: దావాజీగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో పి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ పోషణ్ బీ - పఢాయి బీ అంశాలపై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులకు వచ్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. సూపర్‌వైజర్లు సీహెచ్ నాగపద్మావతి, సత్యవాణి,పాల్గొన్నారు.



పంటకు కష్టం.. రైతుకు నష్టం



- కొనుగోలు లేక వచ్చినకాడికి తెగనమ్ముకుంటున్న పత్తి రైతులు
- గత్యంతరం లేక మోపిదేవిలో పంటను దున్నేస్తున్న క్యాబేజీ రైతులు

కూరగాయలు, వాణిజ్య పంటలకు మోపిదేవి మండలంలోని లంక గ్రామాలు ప్రసిద్ధి. మోపిదేవి వార్పు, మోపిదేవిలంక, కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక, నాగాయితిప్ప, కోసూరువారిపాలెం గ్రామాల్లో కూరగాయలు, వాణిజ్య పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వచ్చిన వరదల కారణంగా వాణిజ్య, కూరగాయల పంటలు సర్వం కొట్టుకుపోయాయి. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లో క్యాబేజీ, క్యాలీఫ్లవర్ 300 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట చేతికి అందివచ్చింది. ఎకరాకు రూ.60వేలు కౌలు చెల్లించి రూ.50వేలకుపైగా పెట్టుబడి పెట్టి 3 నెలలు సాగు చేయగా, ప్రస్తుతం రైతు బజార్లు, ప్రైవేట్ మార్కెట్లలో కేజీ రూ.20 పలుకుతుంది. రైతుల నుంచి గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావట్లేదు. పంట చేతికంది రోజులు గడుస్తున్నాయి. 20 రోజులుగా కొనేవాళ్లు రాకపోవటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. గతేడాది పంట కాలంలో ఎకరాకు రూ.2లక్షల వరకు పంటను కొనుగోలు చేసి బెంగుళూరు, మద్రాసు వంటి నగరాలకు వారే తీసుకెళ్లేవారని, ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యాపారులు కూడా రాకపోవటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ప్రభుత్వమే గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: గద్దె శ్రీహరి, రైతు



మండలంలో సాగు చేసిన క్యాబేజీ, క్యాలిఫ్లవర్ పంటలను మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటికే రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ప్రస్తుతం పంట కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ఏం చేయాలో తోచక ట్రాక్టర్లతో దున్నివేయాలి వచ్చింది.

ఆర్థికంగా నష్టపోతున్నాం: సింహాద్రి రంజిత్ బాబు



ఇటీవల కొద్ది నెలల క్రితం వచ్చిన వరదల కారణంగా నష్టపోయాం. సాగు చేసి పంట పండించినా కొనేవారు లేక మరింత నష్టాల్లో కూరుకుపోతున్నాం. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు నూరుశాతం రాయితీపై విత్తనాలు అందించి రైతులను ఆదుకోవాలి.

దేశానికి అన్నం పెట్టే రైతన్నల పరిస్థితి నేడు ఎంతో దుర్భరంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో అమ్మకానికి పెట్టాక ధరలు తగ్గడం, కొనేవాళ్లు లేకపోవడం, ప్రభుత్వ సాయం అందకపోవడం వంటి సమస్యలన్నీ ఒక్కసారిగా మీద పడటంతో వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు పంట పండించడం పెద్ద కష్టమేం కాకపోవచ్చు కానీ పండించిన పంటను మార్కెట్లో అమ్ముకోవడమే ఎంతో కష్టంగా మారింది. వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి సాగుచేసిన క్యాబేజీ, పత్తి పంటలకు నేడు గిట్టుబాటు ధర లేకపోవడం, మార్కెట్లో కొనే నాథుడు రాకపోవడంతో చేతికొచ్చిన పంట నంతా వచ్చినకాడికి తెగనమ్ముకుంటున్నారు. అదీ కుదరకపోతే ట్రాక్టర్‌తో దున్నేస్తున్నారు. ఏంటి రైతన్నా నీకొచ్చిన కష్టం అని అడిగితే దానికి సమాధానం వారి కన్నీళ్లలో కనిపిస్తుంది.

- ఆంధ్రజ్యోతి, మోపిదేవి, కంచికచర్ల

పత్తి ధర దారుణంగా పడిపోయింది. క్వింటా రూ.5వేల నుంచి రూ.5,500 మించి రావటం లేదు. చివరితీత పత్తి నాణ్యత తగ్గటంతో వ్యాపారులు చురుగ్గా కొనటం లేదు. కొద్ది రోజుల నుంచి సీసీఐ కూడా తీసుకోవటం లేదు. మరో గత్యంతరం లేక రైతులు అయినకాడికి తెగనమ్ముకుంటున్నారు. జిల్లాలో పత్తితీతలు దాదాపుగా పూర్తయ్యాయి. వాటి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదు. గులాబీ రంగు ఆశించటంతో ఎక్కువ భాగం గుడ్డి (నల్లమచ్చ) పత్తి రావటంతో పాటుగా విత్తనాలు నాసిరకంగా ఉంటున్నాయి. దీంతో ఈ పత్తిని కొనేందుకు స్థానిక వ్యాపారులు ముందుకు రావటం లేదు. ఆచితూచి తీసుకుంటున్నారు తప్పితే గతంలో మాదిరిగా చురుగ్గా కొనటం లేదు. నిన్నటి దాకా కొన్న గుజరాత్ వ్యాపారులు కూడా కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిగా నిలిపేశారు. భారత పత్తి సంస్థ (సీసీఐ) కూడా కొద్దిరోజుల నుంచి పెద్దగా కొనటం లేదు. దాదాపుగా కొనుగోళ్లను నిలిపేసిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులు వచ్చిందే ధర అన్నట్టుగా అమ్ముకుంటున్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.7,520. ప్రస్తుతం క్వింటాకు రూ.5,500 లోపు ధర రావటం గగనమవుతోంది. పత్తిని నిల్వ ఉంచినా ఉపయోగం లేనందున అమ్మేస్తున్నారు. అయితే ఎలాంటి వ్యర్థాలు, నల్లమచ్చ లేకుండా ఉన్నట్టయితే ముఖ్యంగా రెండు, మూడు తీతల పత్తిని రూ.6,800 కొంటున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి రైతులు అమ్మకుండా పెద్దగా పత్తి నిల్వ చేయలేదు. ఆర్థికంగా వెసులుబాటుతో పాటు తగిన వసతులున్న అతికొద్ది మంది మాత్రమే మున్ముందు ధర పెరుగుతుందన్న ఆశతో పత్తి నిల్వ చేశారు. ఈ సీజన్‌కు సంబంధించి జిల్లాలో రైతుల నుంచి సీసీఐ రూ.384.41 కోట్ల విలువైన పత్తి కొనుగోలు చేసింది. తిరువూరు ఏఎంసీ పరిధిలో 1,83,431.72 క్వింటాళ్లు, నందిగామ ఏఎంసీ పరిధిలో 35,662.52 క్వింటాళ్లు, జగ్గయ్యపేట ఏఎంసీ పరిధిలో 1,66,246.96 క్వింటాళ్లు, మైలవరం ఏఎంసీ పరిధిలో 69,185.10 క్వింటాళ్లు, కంచికచర్ల ఏఎంసీ పరిధిలో 66,716.86 క్వింటాళ్లు, వెరశి 5,21,243.16 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసింది.

వంశీ అరెస్టులో ఉత్కంఠ!

- భవానీపురం పీఎస్ వద్ద మొదటి స్టాప్
- అక్కడి నుంచి కృష్ణలంక పీఎస్‌కు తరలింపు
- కాన్వాన్ వెనకే వచ్చిన వంశీ సతీమణి
- అడ్డుకుని విచారించి పంపేసిన పోలీసులు
- కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో నిషేధాజ్ఞలు

హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో విజయవాడకు తరలింపు

వన్‌టౌన్, విద్యాధరపురం, ఆటోనగర్, జగ్గయ్యపేట రూరల్, నందిగామ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టులో హైటెన్షన్ నెలకొంది. హైదరాబాద్‌లో ఆయన్ని అరెస్టు చేసిన పోలీసులు ఆయన్ను రోడ్డుమార్గం ద్వారా విజయవాడకు తీసుకువస్తూ ఉదయం 10.30 నుంచి 11 గంటల ప్రాంతంలో అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు గరికపాడు వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి గౌరవరం వరకు ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, తదితర శాఖల అధికారులు పర్యవేక్షించారు. చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద జగ్గయ్యపేట వైసీపీ కన్వీనర్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వంశీ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడి నుంచి ఆయన్ను మొదట విజయవాడ శివారు పోలీసు స్టేషన్‌గా ఉన్న భవానీపురం తరలించారు. అక్కడ సుమారు 10 నిముషాలు మాత్రమే సెల్లార్‌లో ఉంచి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్కడి నుంచి నగరంలోని కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలించారు. భవానీపురం పోలీసుస్టేషన్‌లో వంశీని ఉంచారన్న సమాచారం తెలుసుకుని వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు ముందస్తుగానే అప్రమత్తమై భద్రతా చర్యలు చేపట్టారు. ఆయన్ను అక్కడి నుంచి తరలించడంతో అక్కడి అలజడి సర్దుమణిగింది.





వంశీని స్టేషన్‌లోకి తీసుకెళ్తున్న పోలీసులు, అంతర్రాష్ట్ర సరిహద్దు గరికపాడు వద్ద వంశీని తీసుకొస్తున్న పోలీసు కాన్వాయ్



కృష్ణలంక పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ టెన్షన్

వల్లభనేని వంశీని భవానీపురం పోలీసు స్టేషన్ నుంచి కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలించిన తరువాత అక్కడ హై టెన్షన్ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే వంశీని పరామర్శించేందుకు పోలీసు స్టేషన్ వద్దకు వచ్చిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, పలువురు వైసీపీ నేతలు, పోతిన మహేష్, లాయర్ తానికొండ చిరంజీవి, వంశీ సతీమణి పంకజశ్రీలను పోలీసులు స్టేషన్ గేటు వద్దే అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పెనమలూరు వైసీపీ ఇన్‌చార్జి దేశభక్తుని చక్రవర్తి, పలువురు పార్టీ నేతలు, గన్నవరం నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు తరలివచ్చారు. దీంతో స్టేషన్ వద్ద ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. స్టేషన్ గేటు ముందే పంకజశ్రీ, లాయర్లు గంటల తరబడి నిలబడి ఉండటంతో ఎట్టకేలకు పోలీసు అధికారులు వారిని స్టేషన్‌లోకి అనుమతించి వంశీతో మాట్లాడే అవకాశం కల్పించారు. సుమారు 30 నిమిషాలకు పైగా వారు వంశీతో మాట్లాడి బయటకు వచ్చారు.



వంశీ సతీమణిని విచారించిన పోలీసులు

హైదరాబాద్‌లో వంశీని అరెస్టు చేసినప్పటి నుంచి పోలీసుల కాన్వాయ్‌తో పాటు ఆయన సతీమణి పంకజశ్రీ తన వాహనంలో అనుసరిస్తూ వచ్చారు. నందిగామ సమీపంలో పోలీసులు ఆమె కారును అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ కార్యకర్తల హడావుడి నేపథ్యంలో ఆమెను మునగచర్ల సమీపంలోని బోస్ డ్రైవింగ్ స్కూలుకు తరలించారు. ఏసీపీ ఏబీజీ తిలక్, నందిగామ, నందిగామ రూరల్, జగ్గయ్యపేట సీఐలు లచ్చునాయుడు, చవాన్, వెంకటేశ్వరరావు ఆమెను విచారించారు. అరెస్టు సమయంలో వంశీ ఎవరెవరికి ఫోన్‌లు చేశారన్న అంశంపై ఆరా తీసినట్లు తెలిసింది. ఆమె వద్ద ఉన్న వంశీమోహన్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. అనంతరం ఆమెను హైదరాబాద్ తిరిగి పంపాలని భావించినా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె కోరినట్టు విజయవాడ వైపు పంపారు. ఈ సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అక్కడకు చేరుకుని కలిసే ప్రయత్నం చేయగా అప్పటికే పోలీసులు ఆమె వాహనాన్ని పంపించేయడంతో ఆయన వెనుతిరిగి వెళ్లిపోయారు.



పటమట స్టేషన్లోకి అనుమతి లేదు..!

వల్లభనేని వంశీ మోహన్‌ను పటమట పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారని సమాచారంతో స్టేషన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఉదయం నుంచి ఏసీపీ, పటమట సీఐ, గుణదల సీఐ స్టేషన్లోనే ఉన్నారు. స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని వచ్చిన ఫిర్యాదుదారులను తర్వాత రావాలని తిప్పి పంపేశారు. ఆవరణలో కేవలం సిబ్బంది తప్ప మరెవ్వరినీ అనుమతించలేదు. దీంతో ఫిర్యాదుదారులు కిమ్మనకుండా వెనక్కి వెళ్లిపోయారు. మధ్యాహ్నం స్టేషన్ సమీపంలో తలశీల రఘురాం తన వాహనంలో తనిఖీ చేసి వెళ్లిపోయారు. అనంతరం అక్కడికొచ్చిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ రాజకీయ కక్షతోనే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారని ఆరోపించారు. దీంతో పోలీసులు వెళ్లిపోవాలని సూచించారు. మధ్యాహ్నం సత్యవర్ధన్‌ను వైజాగ్ నుంచి స్టేషన్‌కు తీసుకొచ్చారు. దీంతో ప్రత్యేక పోలీస్ విభాగం అక్కడకు చేరుకుని సత్యవర్ధన్ కిడ్నాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



పోలీసులతో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం

- ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్

వన్‌టౌన్: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. అందుకు ఉదాహరణ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు అని చెప్పారు. వంశీ అరెస్టు పై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

వంశీపై ప్రభుత్వం కక్ష సాధింపులు

- లాయర్ తానికొండ చిరంజీవి

మాజీ ఎమ్మెల్యే వంశీపై ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని ప్రముఖ లాయర్ తానికొండ చిరంజీవి అన్నారు. పోలీసు స్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ వంశీపై ఏదో ఒక కేసు నమోదు చేసి, నాన్ బెయిల్‌బుల్ కేసు పెట్టి 100 రోజుల వరకు బెయిల్ రానీయకుండా జైలులో పెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు.

అన్యాయంగా వంశీపై కేసు

మాజీ ఎమ్మెల్యే మొండితోక

వంశీపై అన్యాయంగా కేసు బనాయించి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నందిగామ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. వంశీపై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు.

వంశీ అరెస్ట్‌పై అనుమానాలు

- వైసీపీ నేత పోతిన

రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైసీపీ నేత పోతిన మహేష్ అన్నారు. వంశీ అరెస్టుపై తమకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రభుత్వం కావాలనే వంశీని కేసుల్లో ఇరికించటానికి ప్రయత్నిస్తుందన్నారు.

అవుట్ సోర్సింగ్‌లో 'రిటైర్డ్ ఎంప్లాయిస్' ఆదేశాలు విరమించుకోవాలి

బస్‌స్టేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ క్లరికల్ సిబ్బంది ఖాళీలకు సంబంధించి అవుట్ సోర్సింగ్‌లో పదవీ విరమణ చేసిన వారిని పెట్టాలని ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య గురువారం ఆర్టీసీ ఎండీకి లేఖ రాశారు. ఖాళీలు పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ అయిదేళ్లలో అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో పదోన్నతులు లేకుండానే రిటైర్ అయ్యారని, మరో వైపు త్వరలో పదోన్నతులు వస్తాయని ఎదురు చూస్తున్న సమయంలో రిటైర్డ్ ఉద్యోగులను అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకుని భర్తీ చేయాలని ఉన్నతాధికారి ఇచ్చిన నోటిఫికేషన్ ఆందోళన కలిగిస్తుందన్నారు. పదోన్నతుల విషయంలో అధికారులకు ఒక న్యాయం, కిందిస్థాయి ఉద్యోగులకు మరో న్యాయం జరుగుతుందన్నారు.

మాజీ మంత్రి పేర్ని నాని హౌస్ అరెస్టు

- ఇంటికి వెళ్లి నానితో చర్చించిన ఏఎస్పీ, డీఎస్పీ



పేర్ని నానితో మాట్లాడుతున్న ఏఎస్పీ సత్యనారాయణ, డీఎస్పీ రాజా

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు దృష్ట్యా ముందస్తు భద్రతాచర్యల్లో భాగంగా మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)ని హౌస్ అరెస్టు చేశారు. ఏఎస్పీ సత్యనారాయణ, డీఎస్పీ రాజా గురువారం ఉదయం నాని ఇంటికి పోలీసు బలగాలతో వెళ్లారు. ఈ సందర్భంగా వారు నానికి కొన్ని సూచనలు చేశారు. అనుమతి లేకుండా బయటకు వెళ్లరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని తెలిపారు. దాదాపు 40 నిముషాలపాటు వారు నానితో చర్చలు జరిపారు. ఇనకుదురు సీఐ పరమేశ్వరరావు, ఆర్‌పేట సీఐ ఏసుబాబు, మచిలీపట్నం, ఆర్‌పేట ఎస్సైలు కూడా అక్కడికి చేరుకున్నారుర. పేర్ని నాని ఇంటి వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించడంతో మచిలీపట్నంలో కాసేపు సంచలనం రేకెత్తింది. రామానాయుడుపేట సెంటర్ నుంచి, పేర్ని నాని ఇంటి వరకు పోలీసులు రావడంతో వైసీపీ కార్యకర్తలు పేర్ని నాని ఇంటికి చేరుకున్నారు. అయితే హౌస్ అరెస్టు సంగతి తెలుసుకుని ఎవరి ఇళ్లకు వారు వెళ్లారు.

144 సెక్షన్ అమలు

మచిలీపట్నం, గుణదల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అరెస్ట్ నేపథ్యంలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 144, 30 సెక్షన్ల అమలు చేస్తున్నట్టు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం కృష్ణాజిల్లాలో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేయకూడదని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ఎన్టీఆర్ జిల్లాలోనూ...

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 13 నుంచి మే 12 వరకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు తెలిపారు. నగరంలో కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలు, టెన్త్, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో ఈ సెక్షన్ 30 అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమయంలో కమిషనరేట్ పరిధిలో ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన, ధర్నాలు పోలీసుల ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించరాదన్నారు. నిషేధాజ్ఞలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వంశీ అరెస్టులో తప్పులేదు

- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దళిత నేత సత్యవర్ధన్‌పై దౌర్జన్యకాండను చేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయడంలో తప్పులేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ సీఎంగా ఉన్న జగన్ మెప్పుకోసం కన్నతల్లిలాంటి టీడీపీ కార్యాలయంపై దాడి జరపడం సిగ్గుచేటన్నారు. అక్రమాలకు పాల్పడినవారెవరూ తప్పించుకోలేరన్నారు.

రాజకీయాల్లో హత్యలుండవు..ఆత్మహత్యలే..!

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



పటమట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో హత్యలుండవు కేవలం ఆత్మహత్యలే ఉంటాయని రాజకీయ అనుభవజ్ఞులు చెప్పేవారని దానికి వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నిదర్శనంగా నిలుస్తున్నాడని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ వంశీ అరెస్టు సక్రమమేనని ఆయన ఒక నేరాన్ని చేసి దాన్ని కప్పిపుచ్చడానికి మరిన్ని నేరాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేస్తేనే పోలీసులు వంశీని అరెస్టు చేశారన్నారు. రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, కలపాల విక్రమ్ పాల్గొన్నారు.

వంశీ మనిషికాదు.. మృగం

- నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వంశీమోహన్ మనిషి కాదని మృగంలాంటి వాడని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య విమర్శించారు. వంశీఅరెస్టుపై స్పందించిన సౌమ్య తనకు రాజకీయ జీవితాన్నిచ్చిన చంద్రబాబులాంటి మహోన్నతమైన వ్యక్తిపైన, ఆయన కుటుంబ సభ్యులపైన తీవ్ర వ్యాఖ్యలు చేసిన వంశీని కఠినంగా శిక్షించాలని సూచించారు.

దుర్మార్గులను ప్రభుత్వం ఉపేక్షించదు

- ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా



పామర్రు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రజాసామ్య స్ఫూర్తితో కొనసాగుతున్న ప్రభుత్వంలో అరాచక శక్తులు, దుర్మార్గాలకు పాల్పడేవారిని ఎంతమాత్రం ఉపేక్షించడం జరగదని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. గురువారం వంశీ అరెస్టుపై జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిర్యాదుదారుడైన దళిత వర్గానికి చెందిన యువకుడిని కేసు ఉపసంహరణ కోసం భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు కిడ్నాప్‌కు పాల్పడడం వంశీ చేసిన మరో దుర్మార్గరపు చర్య కాదా అని ప్రశ్నించారు.

పోలీసులపై గౌరవం పెరిగింది

- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దుర్మార్గుడైన వంశీమోహన్ అరెస్టుతో రాష్ట్ర పోలీసులపై ప్రజల్లో మరింత గౌరవం పెరిగిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పు చేసిన వారెవ్వరైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదు చేసిన దళితుడిని కిడ్నాప్ చేసి ఒత్తిడి తెచ్చి కేసును మాఫీ చేయాలని ప్రయత్నాలు చేశారన్నారు. అధికారమదంతో విర్రవీగితే ఏం జరుగుతుందో వంశీ అరెస్టు ఒక ఉదాహరణ అన్నారు. త్వరలోనే కొడాలి నానీ సైతం కటకటాల పాలవ్వడం ఖాయమన్నారు. ఇద్దరు మిత్రులు త్వరలోనే జైలులో కలుస్తారని జోస్యం చెప్పారు.

వంశీ పాపం పండింది

- మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసి తగులబెట్టి అక్రమాలకు పాల్పడిన వల్లభనేని వంశీ పాపం ఇన్నాళ్లకు పండిందని మాజీ ఎంపీ, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. మచిలీపట్నంలో గురువారం రాత్రి మీడియాతో మాట్లాడారు. గన్నవరంలో వంశీ దమనకాండ ఇంతా అంతా కాదన్నారు. ఎంతోమందిపై కేసులు పెట్టించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారన్నారు. మహిళలను వేధించారన్నారు.

విర్రవీగిన ప్రతి ఒక్కరూ ఊచలు లెక్కపెట్టాల్సిందే!

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న



వన్‌టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జగన్ రెడ్డిని చూసి విర్రవీగిన ప్రతి ఒక్కరూ ఊచలు లెక్కపెట్టాల్సిందేనని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ఎక్స్‌లో పోస్టు చేశారు. వంశీ అరెస్టు నేపథ్యంలో ఆయన స్పందిస్తూ టీడీపీలో నేతగా ఎదిగి పక్కపార్టీలోకి వెళ్లి ఇష్టం వచ్చినట్టు వాగితే ఎంతవాడినైనా వదిలే ప్రసక్తి లేదని చెప్పడానికి వంశీ అరెస్టే ఉదాహరణ అని చెప్పారు. మొరిగిన కుక్కలు చాలా ఉన్నాయని, అవి కూడా త్వరలోనే బోనులోకి వెళతాయన్నారు.

వంశీ దుర్మార్గుడు

- టీడీపీ నేతల ధ్వజం



తోట్లవల్లూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వల్లభనేని వంశీ లాంటి దుర్మార్గుడు ఎవరూ ఉండరని, ఫిర్యాదు ఇచ్చిన దళిత వ్యక్తి సత్యవర్ధన్‌ని బెదిరించి కేసు వెనక్కు తీసుకుంటున్నట్టు కోర్టులో అఫిడవిట్ వేయించటం అతడి దుర్మార్గానికి పరాకాష్ట అని టీడీపీ సీనియర్ నేత ఎన్ విజయకుమార్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. గరికపర్రులో గురువారం విలేకరులతో మాట్లాడుతూ తనకు రాజకీయ జన్మనిచ్చిన కన్నతల్లిలాంటి టీడీపీ కార్యాలయాన్ని వంశీ తగులపెట్టించాడని, అధికారంలో ఉన్నప్పుడు అంతులేని అరాచకాలు చేశాడన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



నితిన్ గడ్కరీని కలిసి రైతుల తరఫున విన్నవిస్తున్న ఎంపీ పురందేశ్వరి

రైతుల అవస్థలు తొలగించి న్యాయం చేయండి

గొల్లపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గొల్లపూడి నుంచి పెద అవుటుపల్లి వరకు (ప్యాకేజీ-3) పశ్చిమ బైపాస్ నిర్మాణంలో 12 ఏళ్ల నుంచి దారి సౌకర్యం లేక రైతులు పడుతున్న అవస్థలను తొలగించి దారి ఏర్పాటుతో న్యాయం చేయాలని రాష్ట్ర జాతీయ రహదారుల శాఖ రీజనల్ అధికారికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారు. రైతుల సమస్యలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ పురందేశ్వరి, బీజేపీ నేత నూతులపాటి బాలకోటేశ్వరరావు గతంలో గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

బుధవారం మరోమారు పురందేశ్వరి రైతులతో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి సమస్యను వివరించగా ఆయన స్పందించి ఆర్వోకు ఆదేశాలిచ్చినట్టు గురువారం విలేకర్లకు తెలిపారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అమరావతి, గన్నవరం విమానాశ్రయం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అభివృద్ధి కోసం రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని ఆర్వోను ఆదేశించినట్టు చెప్పారు.

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 450



ఈ-శ్రమ పోర్టల్‌లో శ్రామికుల వివరాలు నమోదు చేయండి

• సర్వే సిబ్బందికి ఎంపీడీవో సీతామహాలక్ష్మి సూచన

పెదపారుపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఈ శ్రమ పోర్టల్‌లో అసంఘటిత రంగ శ్రామికుల వివరాలను నమోదు చేయాలని సర్వే సిబ్బందికి ఎంపీడీవో సీతామహాలక్ష్మి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే సిబ్బందికి ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కింద అసంఘటిత రంగ శ్రామికులు ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. నమోదు ప్రక్రియను త్వరగా మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఫోన్ లింక్డ్ ఆధార్‌తో పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వీఎస్ బిందు తెలిపారు. సీఎస్ఈ సతీష్, ఈవోపీఆర్డీ వంగా శ్రీనివాస్, ఉపాధిహామీ పథకం ఏపీవో స్ఫూర్తి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


అడ్డాడ హైస్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికురాలికి సూచనలిస్తున్న సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఫణి ధూర్జటి

పామర్రు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఫణి ధూర్జటి ఆదేశించారు. మండల పరిధిలోని అడ్డాడ జడ్పీ పాఠశాలను గురువారం ఎంఈవో గుమ్మడి పద్మావాణితో కలిసి సందర్శించారు. పదోతరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం: డీఎస్పీ ధీరజ్ వినీల్


గుడివాడలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న కేంద్ర బలగాలు

గుడివాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని డీఎస్పీ ధీరజ్ వినీల్ తెలిపారు. గురువారం పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు దళాలు, కేంద్ర బలగాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించామని డీఎస్పీ ధీరజ్ తెలిపారు. కవాతులో సీఐలు, ఎస్సైలు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.


గరికపర్రులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పామర్రు నియోజకవర్గ పరిశీలకుడు విజయకుమార్, పక్కన వీరంకి గురుమూర్తి

ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దు

తోట్లవల్లూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు తేలిగ్గా తీసుకోవద్దని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు నీలాయపాలెం విజయకుమార్ సూచించారు. గరికపర్రు కల్యాణ మండపంలో గురువారం బూత్ కన్వీనర్లు, టీడీపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో ఓటరును నాలుగుసార్లు ప్రత్యక్షంగా లేదా ఫోన్‌ద్వారా కలిసి ఈనెల 27న పోలింగ్ బూత్‌కు తీసుకొచ్చి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. తోట్లవల్లూరు మండలంలో 1309 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, ఈ ఓటర్లు గ్రామంలో ఉన్నారా, బయట ప్రాంతంలో ఉన్నారా అని తెలుసుకుని కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరరావు, రేణుకారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కూటమి కృషి

• ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


దండిగనపూడిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

నందివాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని ప్రజల సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం మండలంలోని దండిగనపూడి, గండేపూడి, పొనుకుమాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. దండిగనపూడిలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రెండేళ్ల నుంచి పంచాయతీ వాటర్ ట్యాంకుకు మెట్లు లేవని, ఏడాది నుంచి ట్యాంక్ కూడా కడగటం లేదని తెలిపారు. ట్యాంక్ నుంచి వచ్చే నీరు దుర్వాసన వస్తోందని, వాడుకోవటానికి కూడా పనికి రావడం లేదని తెలిపారు. పంచాయతీ ఫిల్టర్ బెడ్లు కూడా పని చేయటం లేదని, మరమ్మతులు చేస్తాం అంటూ టెండరు వేసిన కాంట్రాక్టర్ పని చేయటం లేదని వెనిగండ్లకు తెలిపారు. అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. దండిగనపూడి గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. టీడీపీ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, చాట్రగడ్డ రవి, రామకృష్ణ, జగన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, మండల డీసీ అధ్యక్షుడు బి.ఏసుబాబు, గ్రామస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వమానవాళి కోసం ప్రత్యేకపూజలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు రమాసహిత సత్యనారాయణ స్వామి 72వ బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. ఆలయ అర్చకుడు రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సర్వమానవాళి కోసం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్నసమారాధన నిర్వహించారు. ఆరువేల మంది భక్తులు అన్నసమారాధనలో పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, కొప్పురావూరి రవీంద్ర, కాగితం హరికృష్ణ, వెంకటేష్, మురాల నరేష్, కోడే శారద, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

16న గుడివాడలో 10కే రన్

గుడివాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పర్వతనేని జగన్మోహనరావు 20వ వర్ధంతి సందర్భంగా ఈనెల 16న నిర్వహించనున్న 10కే రన్‌ను విజయవంతం చేయాలని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు కోరారు. గురువారం స్టేడియం కమిటీ కార్యాలయంలో పోలీసు సీఐలతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ట్రాఫిక్ ఆంక్షలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సీఐలు కొండపల్లి శ్రీనివాస్, సీహెచ్ నాగప్రసాద్, ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.


బౌద్దస్తూపం వద్ద ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్న బుద్దులు

ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

గుడివాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక ముబారక్ సెంటర్ సమీపంలోని బౌద్ధారామం వద్ద బుధవారం సాయంత్రం బుద్ధ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బౌద్ధ మహాసభ సభ్యుడు జయరాజు మాట్లాడుతూ బుద్ధుడు జన్మించి 2568 సంవత్సరాలైన సందర్భంగా మాఘ పూర్ణిమ వేడుకలను బౌద్ధారామం వద్ద బుద్ధుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్టులు బాబీ, బౌద్ధ మహాసభ కోశాధికారి ఏవీ రాజు, బుద్ధులు పాల్గొన్నారు.

పక్క జిల్లాల కోళ్లు, గుడ్లు కొనొద్దు


మాట్లాడుతున్న ఎంపీడీవో సీతామహాలక్ష్మి

పెదపారుపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తున్న ప్రస్తుత తరుణంలో కోళ్ల ఫారాల యజమానులు, కోడి మాంసం, గుడ్లు విక్రయదారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పెదపారుపూడి ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, ఫారం యజమానులు, కోళ్ల మాంసం, గుడ్ల విక్రయదారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని గ్రామాల్లోనూ అవగాహన కోసం టాం టాం వేయించినట్లు తెలిపారు. ఉభయ గోదావరి, ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల నుంచి కోళ్లు, గుడ్లు కొనవద్దని తెలిపారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. నరసింహారావు వ్యాధి లక్షణాలు, సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ జయంత్, ఈవోపీఆర్డీ వంగా శ్రీనివాస్, ఫారం ప్రతినిధులు, చికెన్, ఎగ్స్ విక్రేతలు పాల్గొన్నారు.

17న రామాంజనేయస్వామి విగ్రహ, శిఖర ప్రతిష్ఠ



కూచిపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కోసూరులో ఈనెల 17న రామాంజనేయస్వామి విగ్రహ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఈ నెల 15 నుంచి మూడు రోజుల పాటు విశేష పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో మహిళా వెయిట్ లిఫ్టర్లను సత్కరిస్తున్న స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

గుడివాడ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల పతకాలు సాధించిన వెయిట్ లిఫ్టర్లు ఉషా, ఎన్.వి.ఎన్ అను, జి.లోహిత, పి.అనంత సత్యదుర్గ, జి. సుభాషిణి, గోపికలను సత్కరించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు కోన రామారావు, సభ్యులు బొప్పన కుటుంబరావు, మెరుగుమాల శివరామకృష్ణ, కందిపల్లి సూర్యనారాయణ, బోనం నరసింహారావు, పొన్నూరు సత్యనారాయణ, మాచర్ల రామకృష్ణ, కోచ్ మారెళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


సుష్మ, నిర్మల, జయలక్ష్మిని సత్కరిస్తున్న తారకరామా వాకర్స్ క్లబ్ సభ్యులు

తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

గుడివాడ: తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేటీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుష్మ, కళాశాల పాలకవర్గ కార్యదర్శి పి.నిర్మల, మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మిని ఘనంగా సత్కరించారు. గురువారం కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి చిన్నం గంగాధరరావు, జోన్ చైర్మన్ సయ్యద్ మహబూబ్ అలీ, సభ్యులు సి.హెచ్ సుబ్రహ్మణ్యం, ప్రత్తిపాటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో..


లక్ష్మీ సుజాతను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మణరావు

గుడ్లవల్లేరు: స్వాతంత్ర సమరయోధురాలు సరోజనీనాయుడు జయంతి సందర్భంగా గుడ్లవల్లేరు వీవీఐపీఎస్ ఫార్మసీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడివాడ జేసీఆర్టీ స్వచ్ఛంద సంస్థ మాజీ అధ్యక్షురాలు టి.లక్ష్మీ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, ఉమెన్స్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ కమిటీ చైర్మన్ కె.పరిమళ, అమీనాబీ, రవీషా, ప్రశాంతి, బాలకృష్ణ, సత్యశ్రీ, శ్రావణి, రజని, వినోద్, సాయిధాత్రి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్య ఎంపీఏ పరీక్షలు ప్రారంభం


పరీక్షలు రాస్తున్న నాట్య విద్యార్థులు

కూచిపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠంలో ఎంపీఏ నాట్య రాత పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ, నాట్య ప్రాశస్త్యం అంశంపై జరిగిన పరీక్షకు 16 మంది నాట్య విద్యార్థులు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా చింతా రవిబాలకృష్ణ, పరీక్షల అధికారిగా డాక్టర్ యేలేశ్వరపు శ్రీనివాస్ వ్యవహరించారు.

ఏఎన్ఆర్ కళాశాల బీఎస్సీ ఫిజిక్స్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల పాలకవర్గ సభ్యులు

గుడివాడ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విజయవాడలో నిర్వహించిన సింటిల్లా 6.0లో స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల డిగ్రీ బీఎస్సీ ఫిజిక్స్ విభాగం విద్యార్థులు క్రియేటివ్ టెంప్లేట్, స్పాట్ ఫొటోగ్రఫీలో ప్రథమ బహుమతి, గెస్ ఇట్.. రెప్లికాలో ద్వితీయ బహుమతులను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కళాశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షకార్యదర్శులు ఎల్ఆర్‌కె ప్రసాద్, కె.ఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, బీఎస్సీ భౌతిక శాస్త్ర విభాగాధిపతి కొడాలి అనీల్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, కె.రూప, బి.శ్రీదేవి, బి.దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ్ బీ - పడాయి బీ శిక్షణ ప్రారంభం


శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు

పెదపారుపూడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలందరికీ వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోషణ్ బీ - పడాయి బీ అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఎం.శివనాగరాణి, జి.అరుణ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2023, మే 10న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై దృష్టి సారించటంతోపాటు ప్రీ స్కూల్ నాణ్యతను మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో ప్రఖ్యాత మణిపాల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందంచే మెగా మెడికల్ క్యాంప్ గురువారం స్థానిక లయన్స్ సేవాభవన్‌లో నిర్వహించారు. శిబిరాన్ని ఎస్‌సీఎస్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజశ్రీ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 80 మందికి పైగా మహిళలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి స్పాన్సర్‌గా పోలవరపు జగదీశ్వరరావు(యూఎస్ఏ) వ్యవహరించారు. క్లబ్ అధ్యక్షులు శశికళ, వైపీసీ ప్రసాద్, కొసరాజు బాపయ్య చౌదరి, కొసరాజు విజయ, పోలవరపు లలిత పద్మ, కొసరాజు తులసి, మూల్పూరి భార్గవి, అడుసుమిల్లి జోత్న్న, పొట్లూరి సావిత్రి, పొట్లూరి నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

80 మందికి వైద్య పరీక్షలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో ఉమా ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో గురువారం విజయవాడకు చెందిన ప్రవీణ్ కార్డియాక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గుండె పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ పొలగాని విశ్వనాథ్ ఆధ్వర్యంలో 80 మందికి పరీక్షలు చేశారు. గుండె సమస్యలున్నట్టు తేలిన 20 మందిని విజయవాడ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఆర్ఎంపీ టి ఉమామహేశ్వరరావు తదితరులు సహాయ సహకారాలు అందించారు.

ముగిసిన ఆదిలక్ష్మి కామేశ్వరి ఉత్సవాలు

పమిడిముక్కల, ఫిబ్రవరి 13 (ఆంధ్ర జ్యోతి): కూడేరులో రెండు రోజులుగా జరుగుతున్న ఆదిలక్ష్మి కామేశ్వరి ఉత్సవాలు గురువారం వైభవంగా ముగి శాయి. పండుగ వాతా వరణంలో జరిగిన ఉత్సవాల్లో పురుషులు గురనాథ పొంగలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్, ఉత్సవమూర్తులకు కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి విగ్రహంతో నగర సంకీర్తన చేస్తూ వేడుక జరిపారు.

గీతామందిరంలో విగ్రహాల ప్రతిష్ఠ రేపు

పమిడిముక్కల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మంటాడలో నూతనంగా నిర్మించిన గీతామందిరంలో విఘ్నేశ్వర, ఆంజనేయ, సాయిబాబు, నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠ శనివారం వైభవంగా నిర్వహిస్తున్నట్టు కమిటీ తెలిపింది. ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ , విశేష అర్చనలు చేశారు. ప్రతిష్ఠ కార్యక్రమం వైభవోపేతంగా జరిపేందుకు కమిటీ చర్యలు చేపట్టింది.

కనీస వసతులు కల్పించండి

• డీఎల్పీవోకు అపార్ట్‌మెంట్‌వాసుల వినతి

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వలివర్తిపాడులోని రాయల్ గణేష్ క్రూయల్ అపార్ట్‌మెంట్లలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని అపార్ట్‌మెంట్ వాసులు గురువారం డీఎల్‌పీవో సంపత్ కుమారికి వినతిపత్రం అందజేశారు. రాయల్ గణేష్ క్రూయల్ అపార్ట్‌మెంట్‌లో 146 కుటుంబాలు జీవిస్తున్నట్లు తెలిపారు. వీరికి తాగునీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. చెత్త తీసుకెళ్లటానికి కూడా అవకాశం లేదని, వలివర్తిపాడు పంచాయతీకి ఇంటి పన్నులు, ట్యాక్సులు కడుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సురేష్, శ్రీనివాసరావు తదితరులు వచ్చి డీఎల్‌పీవోకు వినతిపత్రం అందజేశారు.

గంగాధరపురంలో తాగునీటి అవసరాలకు నిధులు

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం గంగాధరపురం గ్రామంలో తాగునీటి అవసరాల నిమిత్తం రూ.15 లక్షల నిధులు కేటాయించిందని ఎంపీడీవో డి.వై.విష్ణుప్రసాద్ అన్నారు. గురువారం బొమ్ములూరు పంచాయతీ పరిధి గంగాధరపురంలో నిధులు మంజూరు కాగా, వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఏఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే వేసవికి అందరికీ సక్రమంగా తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెలలో ప్రజలకు సరిపడా నీరు అందించటానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యదర్శి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతోనే ఉన్నతస్థితి


నిమ్మకూరు ఏపీఆర్‌జేసీ కళాశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

పామర్రు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోగలుగుతారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నిమ్మకూరు ఏపీఆర్‌జేసీ కళాశాలలో గురువారం వారికోత్సవం నిర్వహించారు. సైకియాట్రిస్ట్ పి.సుబ్బారావు, డాక్టర్ సృజనప్రియ, విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు ఎలా సన్నద్ధులు కావాలో సూచించారు. ప్రిన్సిపాల్ గ్రేస్ సుభాషిణి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.450	



చల్లపల్లిలో ఆర్డీవో తనిఖీలు

చల్లపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం ఆర్డీవో స్వాతి గురువారం చల్లపల్లిలో తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా నడకుదురు రోడ్డులోని పెట్రోల్ బంకు, కోమల థియేటర్, 5వ నెంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ జి.శ్రీలత, పీడీఎస్ డీటీ శ్రీనివాస్, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో ఎం.ఆంజనేయులు పాల్గొన్నారు.



పెట్రోలు బంకులో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో స్వాతి

బర్డ్ ఫ్లూపై అపోహలొద్దు

ఘంటసాల, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ పట్ల మండల ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.మనోజ్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెటర్నరీ సిబ్బంది, చికెన్ షాపుల నిర్వాహకులు, కోళ్ల ఫారాల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో కోళ్లలో బర్డ్ ఫ్లూ లక్షణాలు ఎక్కడా కనిపించలేదన్నారు. ప్రత్యేకంగా సిబ్బందితో సర్వే చేయిస్తున్నామని మనోజ్ తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా కోళ్ల మరణాలు సంభవిస్తే వెంటనే పశుసంవర్థక, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలని, వాటి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతామని ఆయన తెలిపారు. కోళ్ల ఫారాలు, చికెన్ షాపుల యజమానులు పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీడీవో సుబ్బారావు సూచించారు.



మాట్లాడుతున్న పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్

జబ్బు పడిన కోళ్లను కోయొద్దు

● చికెన్ దుకాణాల యజమానులతో కమిషనర్ గోపాలరావు

పెడన, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జబ్బుపడిన కోళ్లను కోసి చికెన్ విక్రయాలు జరపొద్దని, పట్టణంలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మాంసం దుకాణాల యజమానులకు మునిసిపల్ కమిషనర్ ఎం.గోపాలరావు సూచించారు. గురువారం మునిసిపల్ కార్యాలయంలో చికెన్ దుకాణాల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. చికెన్ దుకాణాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యజమానులకు కమిషనర్ సూచించారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేయొద్దని, డంపింగ్ యార్డు భూమిలో పాతి పెట్టాలని సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిషోర్, శానిటరీ సెక్రటరీలు శ్రీనివాసరావు, శైలేశ్వరి, 30 మంది కోడి మాంసం వ్యాపారులు పాల్గొన్నారు.



కోడిమాంసం దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతున్న కమిషనర్ గోపాలరావు

ఇతర జిల్లాల నుంచి కోళ్లు తేవొద్దు

● చికెన్ షాపుల నిర్వాహకులకు ఈవోపీఆర్డీ అరుణ సూచన

అవనిగడ్డ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ నేపథ్యంలో మండలంలోని చికెన్ షాపుల నిర్వాహకులు ఇతర జిల్లాల నుంచి కోళ్లను దిగుమతి చేసుకోవద్దని ఈవోపీఆర్డీ అరుణ, పంచాయతీ కార్యదర్శి అనిత సూచించారు. గురువారం అవనిగడ్డ 6, 8, 9 వార్డుల్లో చికెన్ షాపులను వారు పరిశీలించారు. దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు.

28 వరకు అవనిగడ్డ సబ్‌డివిజన్‌లో పోలీస్ యాక్ట్

అవనిగడ్డ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గురువారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని డీఎస్పీ టి.విద్యశ్రీ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు చేయొద్దని, ఎవరైనా సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలని ఆమె సూచించారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచేలా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

అవనిగడ్డ రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): చిలుకూరి ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని విశ్వహిందూ పరిషత్ ప్రాంత మఠ మందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మోదుమూడి రామాలయం వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రంగరాజన్‌పై జరిగిన దాడి దేవదాయ, అర్చక, సామాజిక సంస్కరణల వ్యవస్థలపైన, యావత్ హిందూ సమాజంపైన జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.

రీ సర్వేలో తప్పులకు తావివ్వొద్దు

● అధికారులతో కలెక్టర్ డీకే బాలాజీ

ఘంటసాల, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పొరపాట్లు, తప్పులకు తావివ్వకుండా రీ సర్వేను నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. వేములపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. విలేజ్ మ్యాప్, సర్వే రికార్డులను పరిశీలించారు. పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరుగా అందించాలని గ్రామస్థులకు కలెక్టర్ సూచించారు. గ్రామానికి చెందిన రైతు శ్రీకాకుళం సరోజిని పొలం వద్ద ఫీల్డ్ విజిట్ నిర్వహించి, డాక్యుమెంట్లను పరిశీలించారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

తమ దళితవాడలో రహదారులు ఆక్రమణలకు గురయ్యాయని గ్రామానికి చెందిన బూసి శ్రీనివాసరావు, కళింగ రవి కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. ఐదు మీటర్లు ఉండాల్సిన బజార్లు మూడు మీటర్లే ఉన్నాయని, రెండు మీటర్లన్నరలో సీసీ రోడ్లు పోశారని, అటు, ఇటు పక్క నివాస స్థలానికి చెందిన వారు ఆక్రమించుకోవటం వల్ల గడ్డి బండి కూడా వెళ్లడం లేదని, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆక్రమణలు తొలగించాలని మండల అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా సర్వే అధికారిణి ఎన్.జోషిల, సర్పంచ్‌లు సూర్యదేవర వెంకాయమ్మ, గుత్తికొండ రామారావు, తహసీల్దార్ బి.విజయప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు, ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు, రీ సర్వే డీటీ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఆర్.సురేష్, అబ్దుల్ నయీం పాల్గొన్నారు.



వేములపల్లిలో రీసర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

వక్కలగడ్డ సచివాలయం సందర్శన

చల్లపల్లి: వేములపల్లి పర్యటన ముగించుకుని వెళుతూ వక్కలగడ్డ సచివాలయాన్ని కలెక్టర్ బాలాజీ సందర్శించారు. రీ సర్వే రికార్డులను పరిశీలించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ జి.శ్రీలత, రీ సర్వే డీటీ నీలిమ, సర్వేయర్ పుష్పవల్లి, ఆర్ఐ జి.కృష్ణమోహన్, వీఆర్వో ప్రతిమ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు చేయించాలని వినతి

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయించాలని వక్కలగడ్డ సచివాలయానికి వచ్చిన కలెక్టర్ డీకే బాలాజీకి రైతుసంఘం రాష్ట్ర నాయకుడు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ విజ్ఞప్తి చేశారు. టార్గెట్లు పూర్తయ్యాయని రైస్‌మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ఇంకా మాసూలు చేయాల్సిన కుప్పలు చేలల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి నివేదించామని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ తెలిపారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

● హోటళ్లు, టీ స్టాళ్ల నిర్వాహకులకు కలెక్టర్ బాలాజీ హెచ్చరిక

మచిలీపట్నం టౌన్: నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్ల నిర్వాహకులు చెత్తను రోడ్లపై వేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. పారిశుధ్య పనుల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గురువారం ఉదయం నగరంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. మూడు స్తంభాల సెంటర్ వద్ద టీస్టాల్ నిర్వాహకులు తాగేసిన కప్పులు, పేపర్ ప్లేట్లను రోడ్లపై వేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.



తాగేసిన కప్పులు రోడ్డుపై పడేయొద్దని మూడు స్తంభాల సెంటర్‌లో టీ స్టాల్ నిర్వాహకుడికి సూచిస్తున్న కలెక్టర్ బాలాజీ

వల్లభనేని వంశీ అరెస్టు ముమ్మాటికీ సబబే

● తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత

నాగాయలంక, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయడం ముమ్మాటికీ సబబేనని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అన్నారు. వల్లభనేని వంశీ విధ్వంసకారుడని, గన్నవరంలో ఎంతో మంది టీడీపీ కార్యకర్తలు, నాయకుల ఇళ్లపై దాడులు చేయించి భయభ్రాంతులకు గురిచేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్లు తగలబెట్టి పార్టీ ఆఫీసును ధ్వంసం చేయించారని, నారా భువనేశ్వరిని నీచమైన మాటలతో దూషించారని, వంశీ లాంటి వాళ్లు సమాజంలో ఉండటం ప్రమాదకరమని స్వర్ణలత ఆగ్రహం వ్యక్తంచేశారు.

వైసీపీ పాలనలో విర్రవీగిన వారంతా మూల్యం చెల్లించకోక తప్పదు

● కూటమి నేతల హెచ్చరిక

అవనిగడ్డ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): 'చట్టాన్ని గౌరవించకుండా వైసీపీ పాలనలో విర్రవీగిన వారందరికీ వంశీ అరెస్టు ఒక గుణపాఠం. విర్రవీగిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.' అని కూటమి నేతలు హెచ్చరించారు. అవనిగడ్డలో గురువారం విలేకరుల సమావేశంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. మహిళలపై వల్లభనేని వంశీ అవమానకర వ్యాఖ్యలు చేశారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని గన్నవరంలో ఎన్నో అరాచకాలకు పాల్పడ్డాడన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి, ఫిర్యాదు చేసిన దళితుడిని కిడ్నాప్ చేసి కోర్టులో తనకు అనుకూలంగా వాఙ్మూలం ఇప్పించుకోవడం చేశారని ఆరోపించారు. వంశీని అరెస్టు చేయడం ముమ్మాటికీ న్యాయమేనన్నారు.

వంశీ అరెస్టుపై వైసీపీ దుష్ప్రచారం తగదు

● టీడీపీ బంటుమిల్లి నేతలు

బంటుమిల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 'మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టును కక్ష సాధింపు చర్యగా వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదని, చట్టం దృష్టిలో అందరూ సమానులే' అని టీడీపీ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు అన్నారు. గురువారం పార్టీ బంటుమిల్లి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గన్నవరం టీడీపీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ కిడ్నాప్ ఘటనపై అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వంశీని విచారిస్తున్నారని తెలిపారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్షింపబడతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ కాశీ, యిల్లూరి లీలాకృష్ణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

కోడూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు, పశువుల చావిడి దగ్ధమైన ఘటన విశ్వనాథపల్లిలో బుధవారం రాత్రి జరిగింది. తోట ఈశ్వరమ్మ పూరిల్లు, తోట వెంకటేశ్వరరావు పశువుల చావడిలో అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. గ్రామస్థులు అవనిగడ్డ అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను అదుపు చేశారు. రూ.ఐదు లక్షల వరకు నష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారి ప్రసాద్ తెలిపారు.

రెడ్‌క్రాస్ సాయం

తోట ఈశ్వరమ్మ కుటుంబసభ్యులను గురువారం రెడ్ క్రాస్ మండల సభ్యులు పరామర్శించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సమకూర్చిన గృహోపకరణాలు, టార్పాలిన్‌ను అందించారు. మండల శాఖా చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం, కూరగాయలు అందించారు.

సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో అవనిగడ్డ విద్యార్థినుల సత్తా

అవనిగడ్డ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డలో నిర్వహించిన గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో అవనిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయుడు సింహాద్రి రమేష్‌బాబు తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగంలో షటిల్ పోటీల్లో తమ పాఠశాల బాలికలు ప్రథమ స్థానం సాధించారని, త్రోబాల్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం, టెన్నికాయిట్‌లో ద్వితీయ స్థానం సాధించారని ఆయన తెలిపారు. శిక్షణ ఇచ్చిన పీడీ ఉదయ్‌కుమార్‌ను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న అవనిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

సాఫ్ట్‌బాల్ పోటీల్లో నాగాయలంక విద్యార్థులకు ప్రథమ స్థానం

నాగాయలంక: అవనిగడ్డలో నిర్వహించిన సెంట్రల్ జోన్ పోటీల్లో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అండర్-17 సాఫ్ట్‌బాల్ విభాగంలో మొదటి, అండర్-14 బాలికల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు పి.వి.ఎన్.వి.ప్రసాద్ రావు తెలిపారు. విద్యార్థినులను పీడీలు గాజుల లక్ష్మీప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావు, ఎస్ఎంసీ చైర్మన్ వక్కపట్ల లీలామారుతి, గ్రామపెద్దలు అభినందించారు.



విజేతలతో హెచ్ఎం ప్రసాదరావు

ప్రమాదాలు జరగకుండా బస్సులు నడపండి

● ఆర్టీసీ డ్రైవర్లతో ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ బస్సులు నడుపుతూ ప్రయాణికులకు మంచి సేవలందించాలని డ్రైవర్లకు ఏఆర్ ఏఎస్పీ బి.సత్యనారాయణ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా ప్రజారవాణాధికారి ఎ.వాణిశ్రీ అధ్యక్షతన మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిధిలోని ఐదు డిపోలకు చెందిన 15 మంది డ్రైవర్లకు ఏఎస్పీ సత్యనారాయణ, కృష్ణాజిల్లా రవాణా అధికారి బి.ఎస్. శ్రీనివాసనాయక్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇప్పటి వరకు ఒక్క ప్రమాదం కూడా చేయకుండా బస్సులు నడిపిన కె.ఎస్.రావు, ఎం.ప్రసాద్, ఎ.ముక్బాల్‌కు బహుమతులు అందించారు. కె.వెంకన్న, ఆర్.మార్కండేయులు, పి.ఆర్.బాబు, యు.ఎస్.రావు, ఎం.జి.రావు, కె.కృష్ణ, వి.ఎస్.రావు, జి.రవీంద్ర, ఎం.ఎస్.ఎస్.రావు, ఏఆర్ శేఖర్, పి.వి.ఎస్. నారాయణ, బి.ఎస్.రెడ్డి, జి.గోవిందు, బి.బి.శేఖర్, సీహెచ్.ఎస్.ఎస్.రావులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాసనాయక్ తెలిపారు. మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు పాల్గొన్నారు.



ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు అందజేస్తున్న ఏఎస్పీ సత్యనారాయణ

ఆలపాటిని గెలిపించండి

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్య ఓటు వేసి కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పట్టభద్రులను టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ కోరారు. గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో గోపీచంద్, పి.వి.ఫణికుమార్ పర్యటించారు. రోడ్డుపై విధులు నిర్వహిస్తున్న పోలీసులకూ కరపత్రాలు అందజేశారు. అనంతరం బాలాజీ విద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల సంఘ రాష్ట్ర నాయకుడు పి.సుందరరాం, కొమరగిరి చంద్రశేఖర్‌తో మాట్లాడారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై అవగాహన కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను శాసనమండలికి పంపడం ఎంతో అవసరమన్నారు.



బాలాజీ విద్యాలయంలో ప్రచారం చేస్తున్న గొర్రెపాటి గోపీచంద్, పీవీ ఫణికుమార్

ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి నేతల సమాయత్తం

అవనిగడ్డ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. గురువారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పర్యవేక్షణలో గ్రామాల వారీగా ఓటర్ల జాబితాలను విభజించి ప్రతీ 30 మందికి ఓ సమన్వయకర్తను నియమించారు. కూటమి నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, మత్తి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, బండే కనకదుర్గ, బచ్చు కృష్ణకుమారి, లంకే యుగంధర్, ఘంటసాల రాజమోహనరావు, దాసినేని శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేఎస్ లక్ష్మణరావు గెలుపుకోసం విస్తృత ప్రచారం

అవనిగడ్డ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని అవనిగడ్డలో ప్రజాసంఘాలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు వెళ్లి లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులను కోరాయి. ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే సత్తా లక్ష్మణరావుకు ఉందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.పోలినాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బేతు వెంకటేశ్వరరావు వివరించారు.



ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పూర్ణచంద్రరావు, చలమలశెట్టి గాంధీకి కళాసేవక్ పురస్కారం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రముఖ నాట్యాచార్యుడు, రంగస్థల కళాకారుడు యేలేశ్వరపు పూర్ణచంద్రరావు, రంగస్థల నటుడు చలమలశెట్టి గాంధీకి రామకృష్ణా నాట్యమండలి 50 వసంతాల వేడుకల సందర్భంగా కళాసేవక్ పురస్కారాలు అందజేసింది. దొంతులమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా కళావేదికపై నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం రాత్రి రామకృష్ణ నాట్యమండలి ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ జగన్మోహనరావు, కార్యదర్శి శ్రవణ్‌కుమార్ పురస్కారాలందించారు.



పురస్కారం అందుకున్న యేలేశ్వరపు పూర్ణచంద్రరావు

కృష్ణవేణమ్మ విగ్రహం వెలికితీత

కోడూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): హంసలదీవి పవిత్ర కృష్ణా సంగమ ప్రదేశంలో 2016లో ప్రతిష్ఠించిన కృష్ణవేణమ్మ విగ్రహం కనిపించటం లేదని కథనాలు రావడంతో పోలీసు అధికారులు స్పందించారు. గురువారం అవనిగడ్డ సీఐ యువకుమార్ పర్యవేక్షణలో కోడూరు ఎస్ఐ చాణిక్య ఆధ్వర్యంలో సంగమ ప్రదేశంలో ఇసుకలో కూరుకుపోయిన విగ్రహాన్ని వెలికితీసి, యథాస్థానంలో ప్రతిష్ఠించారు.



విగ్రహాన్ని వెలికితీసిన పోలీసులు

కేంద్ర ప్రభుత్వ తీరుతో వక్ఫ్‌బోర్డు నిర్వీర్యం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డును నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సదరుద్దీన్ ఖురేషీ ఆవేదన వ్యక్తం చేశారు. చింతచెట్టు సెంటర్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వక్ఫ్ సవరణ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికలో ముస్లింల అభీష్టాన్ని కేంద్రం తిరస్కరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు.

దేవదాయ శాఖలో అవినీతిపరులకు స్థానం కల్పించొద్దు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దేవదాయ శాఖలో అవినీతిపరులకు స్థానం కల్పించొద్దని ప్రభుత్వాన్ని కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రమణమూర్తి కోరారు. గురువారం చిలకపూడిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాటి మంత్రి బొత్స సత్యనారాయణతో సన్నిహిత సంబంధాలున్న అధికారులకు దేవదాయ శాఖలో పదవులు ఇస్తున్నారన్నారు. సింహాచలం భూముల కుంభకోణంలో బాధ్యులైన వారికి ఉన్నత పదవులు ఇవ్వడం సముచితం కాదన్నారు. సింహాచలం, మానస ట్రస్టు భూములను దిగమింగి సాక్ష్యం లేకుండా దేవదాయ శాఖ రిజిష్టర్లు, సర్వే నెంబర్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సింహాచలం కుంభకోణంపై నిగ్గు తేల్చాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గూడూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గూడూరు మండలం పర్ణశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా మచిలీపట్నం నుంచి విజయవాడ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. రోడ్డు దాటుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. బైక్ నడుపుతున్న యువకుడి తలకు బలమైన గాయమైంది. 108 వాహనంలో ఇద్దరినీ బందరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

వసతిగృహాల విద్యార్థులకు క్రీడా పరికరాలు

అవనిగడ్డ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లోని 10 బాలబాలికల వసతిగృహాల్లో విద్యార్థులకు క్రీడా పరికరాలు సరఫరా చేశారు. హైస్కూల్ విద్యార్థులతోపాటు కళాశాల విద్యార్థులకూ 10 రకాల క్రీడా పరికరాలను సరఫరా చేసినట్లు ఎస్‌డబ్ల్యూవో బి.మోహనరావు తెలిపారు.

చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మోపిదేవి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషణ, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్.రాణి, సీడీపీవో శేషుకుమారి సూచించారు. పోషణ్ బీ- పడాయి బీ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణను మోపిదేవి హైస్కూల్‌లో ప్రారంభించారు. ఏరియా సూపర్‌వైజర్ రత్నమాల, నిర్మల పాల్గొన్నారు.